## ఘనంగా మున్నూరుకాపు కార్తీక మాస వన భోజన మహోత్సవం



ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 16లో..




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 21, నవంబర్, 2022 16 పేజీలు


# చలి పంజా



రోజు రోజుకూ తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం

జన జీవనానికి ఇబ్బందులు

డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత చలి!

2 లో..

**వరంగల్, ప్రభాతవార్త :** రోజు రోజుకూ పెరుగుతున్న చలితో జనం అతలాకుతలమవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టాయి. దీంతో రాత్రి పూట మరింతగా ఉష్ణోగ్రత లు పడిపోయి చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో జన జీవనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం పగటి ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే కేవలం 28 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. నవంబర్ మాసంలోనే ఈ రకమైన పరిస్థితి తలెత్తితే వచ్చే డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత చలి తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



## ఈ రోడ్డు మీద పోయేది!

- అస్తవ్యస్తంగా ఎంత కాలం
- ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోని వైనం
- ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురవుతన్న రోడ్డు



16లో..

గూడూరు, ప్రభాతవార్త

ఎంత కాలమైన ఆరోడ్డు అలా ఉండాల్సిందే తప్ప పట్టించుకున్నవారు లేకుండా పోయారు. వాహనదారులకు కూడా ఇలాంటి రోడ్డు తో రోజులు గడపడం అలవాటైపోయింది. ఎవరిని ఏమనుకున్నా వచ్చేదేమీలేదంటూ నిరాశ నిస్పృహలకు గురవుతున్న వాహనదారులు తమ ఖర్మ ఇంతేలే అంటూ ఎప్పటికప్పుడు రాజీ పడుతూ ఈ రోడ్డుతోనే నెట్టుకొస్తున్నారు.

## భావితరాల భవిష్యత్తుకు గ్రంథాలయాలు



16లో..

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభలో ఎంపి కవిత

మహబూబాబాద్,ప్రభాతవార్త:

పదిమందికి ఉపయోగపడేలా వందమందికి చెప్పుకునేలా కార్యక్రమం చేసినప్పుడే అది చరిత్రలో నిలిచిపోతుందని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ 55వ జాతీయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.



## ఆశీర్వదించండి రాజన్న పాలన తీసుకువస్తా

- వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయి
- 3300 కి.మీ పాదయాత్ర ముగించుకున్న వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

వివరాలు 9 లో..

నడికూడ,ప్రభాతవార్త:

వైఎస్ రాజశేఖర్ రెడ్డి పథకాలు ప్రజల గుండెల్లో ఇంకా పదిలంగా ఉన్నాయని ప్రజల కోసం పని చేసే పార్టీ రావాలని నున్ను ఆశీర్వదిస్తే మళ్ళీ తెలంగాణలో రాజన్న పాలన తీసుకువస్తానని ప్రజాప్రస్తాన పాదయాత్రలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు వైఎస్ షర్మిల నడికూడలో మాట్లాడారు. పాదయాత్రలో భాగంగా నడికూడ మండల కేంద్రంలో మాట్లాడారు.

# చలి పంజా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదు కావడం కూడా చలి పెరిగేందుకు కారణమంటున్నారు. వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరగడంతో పాటు ప్రాజెక్టుల్లో, చెరువుల్లో, బావుల్లో సైతం నీటి మట్టం పెరిగింది. దీంతో తేమ శాతం కూడా పెరగడంతో చలి అధికమవుతుందంటున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లల్లో జనం ఫ్యాన్లు ఆఫ్ చేసి దుప్పట్లను కప్పుకుని పడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏసిలు, కూలర్లను ఎప్పుడో పక్కన పెట్టారు. హీటర్లను బయటకు తీసి రెండు పూటలా వేడి నీటితో స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కార్తీక మాసంలో ప్రజలు ఎక్కువగా చల్లటి నీటితో స్నానం చేస్తారు. చలి తీవ్రతను తట్టుకోలేక వేడి నీళ్లతో స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క కార్తీక సోమవారం మాత్రం చల్లటి నీళ్లతో స్నానం చేసి ఉపవాసాలుంటూ భక్తిపారవశ్యాన్ని చాటుకుంటున్నారు. ఇంత వరకు నవంబర్ మాసంలో తీవ్రమైన చలిని చూడలేదని పలువురు పేర్కొంటున్నారు. స్వెట్టర్లు, మంకీ క్యాపులను సాయంత్రం 6 గంటలు కాగానే వేసుకుంటున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి ప్రభావం ఉండడంతో వాటిని వేసుకోక తప్పడం లేదు. ముఖ్యంగా వృద్దులు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేకువజామున చలి మంటలు వేసుకుని కాపుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో ఉంటున్న వారు మరింత చలిని ఎదుర్కొంటున్నారు. భవనాలలో ఉంటున్న వారికి అంతగా చలి ప్రభావం ఉండకపోవడంతో కొంత మేరకు ఉపశమనం పొందుతున్నారు. రాత్రి 8 అవగానే జనం ఇళ్లకు పరిమితం అవుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారి సంఖ్యల తగ్గింది. మున్ముందు చలి తీవ్రత అధికమయ్యే అవకాశం ఉన్న నేపధ్యంలో ప్రజలు ఇప్పటి నుండే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు వణుకుతున్నారు.

# ఎన్టీఆర్ మాదిరి సీఎం కేసీఆర్ సుపరిపాలన

**-అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ శత జయంతి**

**-వనంలో కమ్మ సామాజిక వర్గం సందడి**

**-రూ.2 కోట్లతో లకారం ట్యాంక్‌బండ్‌పై విగ్రహం**

**-వన సమారాధన సభలో మంత్రి,ఎంపీ నామ**

*రఘునాథపాలెం,నవంబర్ 20 ప్రభాతవార్త:*

ఖమ్మం జిల్లా కమ్మ సామాజిక వర్గం ఆదివారం చెరుకూరి మామిడి తోటలో నిర్వహించిన వన సమారాధన పెద్ద ఎత్తున నిర్వహించారు. సుమారు 40వేల మందికి కుటుంబ సమేతంగా విచ్చేసిన వారికి వనంలో సందడి చేసి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ మాదిరి సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని గుర్తు చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకొని కేసీఆర్ ఆయన బాటలో నడుస్తున్నారని పేర్కొన్నారు. అందరూ బాగుండాలని, అందులో మనం ఉండాలని హితవు పలుకుతూ ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వన సమారాధన ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఎన్టీఆర్ రూపంలో కృష్ణుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వనంలో సందడి



చేసిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆట, పాటలతో ప్రాంగణం అంతా కోలాహలంగా నిండిపోయింది. ఈ సందర్భంగా బారీ ఎత్తున తరలివచ్చిన మహిళలకు ప్రాంగణం ముఖ ద్వారం వద్ద ఉచితంగా పసుపు, కుంకుమ, గంధం, గాజులను అందజేసి కార్తీక మాసంలో శివుడికి ప్రత్యేకంగా పుష్పాభిషేకం, పాలాభిషేకాలు నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు,ప్రధాన కార్యదర్శి తాళ్లూరి జీవన్‌కుమార్‌లు మాట్లాడుతూ ఐక్యంగా ఉండాలని, అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత కలిగిన ఈ సామాజిక వర్గం అట్టడుగున ఉన్న పేదలకు చేయూత ఇవ్వడమే లక్ష్యమన్నారు. మంత్రి పువ్వాడ జ్యోతి ప్రజ్వలన చేసి సుమారు 500 రకాల ఎన్టీఆర్ నటించిన చిత్రాల ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నాయకులు రావూరి సైదుబాబు, మందడపు నరేష్ చౌదరి, నల్లమోతు రఘు, మందడపు సుదీర్, నున్నా రవి, జట్ల శ్రీను, కర్నాటి రమాదేవి, తాళ్లూరి రమాదేవి, మోతుకూరి పాపారావు, సరిపూడి సతీష్ పాల్గొన్నారు.

# కుల, మతాలకు వ్యతిరేకంగా జన భోజనాలు

**-పూర్వీకుల సాంప్రదాయాన్ని పాటించాలి**

**-ధర్నాచౌక్‌లో స్పర్శ నిర్వాహకులు భాస్కర్‌రావు**

*వైద్య విభాగంఖమ్మం, నవంబర్ 20 ప్రభాతవార్త:*

కుల సంఘాలను రాజకీయ పార్టీ నాయకులు ప్రోత్సహించి వన భోజనాల పేరుతో కులాలను, మతాలను వేరువేరుగా చూడటం మంచి పద్ధతి కాదని స్పర్శ సామాజిక అధ్యయన వేదిక, స్పర్శ నిర్వాహకులు కాకి భాస్కర్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని ధర్నాచౌక్‌లో ఏర్పాటు చేసిన జన భోజనాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ.. కుల, మతాలకు వ్యతిరేకంగా ఇలాంటి జన భోజనాలు ఏర్పాటు చేయడం మంచిదన్నారు. పూర్వీకులు



చెట్ల కింద ఒకరింట్లో వండిన వంటలను పక్కపక్కనే ఉంటూ ఐక్యంగా భోజనాలు చేసేవారని గుర్తు చేశారు. కులాలు, మతాలు మనుషులకు అన్నం పెట్టవని, కుల భోజనాలను వ్యతిరేకించాలని, వన భోజనాలను ఆస్వాదించాలని సూచించారు. నేడు ఎక్కడ చూసినా కుల భోజనాలుగా మారాయని, రాబోవు రోజుల్లో పార్టీల భోజనాలుగా మారే అవకాశం ఉందని వాపోయారు. ధర్నా చౌక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 3 వేల మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు ఏనుగు వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బాగం హేమంతరావు, నల్లమల వెంకటేశ్వరరావు, కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగుల కాండాక్ట్ రెగ్యులేషన్స్ మార్చాలి

**ప్రభాతవార్త నవంబర్ 20 ఖమ్మం:**

ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రతకు ప్రతిబంధకంగా ఉన్న ఆర్టీసీ కాండాక్ట్ రెగ్యులేషన్స్‌ను సమూలంగా మార్చాలని, ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ, సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వీడాలని భారత కార్మిక సంఘాల కేంద్రం (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణం వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు బానిసలుగా తయారుచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు వర్ధన్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ అధ్యక్షులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, రీజనల్ ఉపాధ్యక్షులు తోకల బాబు, కోశాధికారి ఎస్‌కె పర్వీన్, సహాయ కార్యదర్శి అయినాల రాంబాబు, రోశయ్య తతదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి వ్రతపీఠం వితరణ

**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 20 - ప్రభాతవార్త:**



మండలంలోని మొర్రేడువాగు ఒడ్డున ఉన్న సత్యనారాయణ స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి చేసుకోవడాఇకి అందరికీ అందుబాటులో ఉండే విధంగా కొత్తగా తయారు చేయించిన వత్రపీఠంను ఎంపీటీసీ కొల్లు పద్మ కుటుంబ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పూజారి ఘంటసాల విష్ణుచరణ్ పూజలు చేసి ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లు కొండల్‌రావు, కొల్లు సంపత్, పావని, కియాన్స్ పాల్గొన్నారు.

## ఒకసారి కాదు... వందసార్లు మొక్కుతా...

**- తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గడల సంచలన వ్యాఖ్యలు**

**- కేసీఆర్ నా పిత్రుసమానులు**

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 20 - ప్రభాతవార్త:*



ఇటీవల ప్రగతి భవన్‌లో ఎనిమిది జిల్లాల్లో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభ కార్యక్రమంలో డీహెచ్ గడల శ్రీనివాసరావు సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం చేసిన విషయం విధితమే. మారుమూల ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసి ప్రారంభించిన శుభ సందర్భంలోనే కొత్తగూడెం జిల్లా బిడ్డగా సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ తాను పాదాభివందనం చేశ్శానని గడల ఇప్పటికే ప్రకటించారు. అయితే కొందరు కావాలని పనిగట్టుకొని ఈ విషయంపై రాద్ధాంతం చేయడం పట్ల కొత్తగూడెం పట్టణంలోని ఆదివారం జరిగిన మున్నూరుకాపు వన భోజనాల వేడుక సాక్షిగా గడల స్పందించారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన జాతిపితగా బంగారు తెలంగాణ సాధన దిశగా సాగుతున్న పరిపాలనాధ్యక్షుడిగా ఉన్న సీఎం కేసీఆర్‌కు తనకు పిత్రుసమానులుగా భావిస్తానని అన్నారు. కేసీఆర్‌తో ఫోటో దిగడం ఆయన పాద పద్మాలను తాకడం తాను ఎంతో అదృష్టంగా భావిస్తా అనే విషయాన్ని కోవిడ్ సమయంలోనే అనేక మీడియా సంస్థలకు ఇచ్చిన ఇంటర్యూలలో వెల్లడించిన విషయాన్ని గడల గుర్తు చేశారు.

## మళ్లీ వస్తాను... ఏమైనా అవసరం ఉంటే ఫోన్ చెయ్



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 20 – ప్రభాతవార్త:**

'ఇప్పుడు మీ ఆరోగ్యం ఎలా ఉంది...మళ్లీ వస్తాను.. ఏమైనా అవసరం ఉంటే నాకు వెంటనే ఫోన్ చేయండి... మీకు ఎలాంటి సాయం చేయడానికైనా నేను ముందుంటాను" అంటూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలానికి చెందిన సూర్య పత్రిక విలేఖరి యాకూబ్‌పాషా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సందర్భంగా ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు., ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి ధైర్యం చెప్పారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, తాను అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, సతీష్, విలేఖరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా సమైక్య బ్రహ్మణ సంఘం కార్తీక వన సమారాధన

**కార్పొరేషన్,నవంబర్ 20 ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా సమైక్య బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని శ్రీనివాస నగర్‌లో గల ఎస్ఎన్‌మూర్తి మామిడి తోటలో సమైక్య వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎంవీఎస్ బాలరాజులు హాజరయ్యారు. అనంతరం జిల్లా బ్రహ్మణ సమైక్య బ్రహ్మణ సంఘం అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా మన బ్రహ్మణుల్లో ఉన్న ఐక్యత తెలుస్తుందని అన్నారు. అనంతరం పిల్లలకు, పెద్దలకు యోగా పోటీలు, ఆటల పోటీలు వంటివి నిర్వహించడంతో తోటలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బ్రహ్మణులందరికి సామూహిక భోజనం చేశ్వారు.

ఈ వన సమారాధన కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొన్నారని బ్రహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు తెలిపారు. బ్రహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండూరి ఆదిత్య సరస్వతి కుమార్, వైష్ణవ సంఘం అధ్యక్షులు శేష భట్టర్, రఘునాథచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుధ్యోగులకు చేయూతనిస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త

వేలేర్ ప్రభాతవార్త నవంబర్20:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుధ్యోగులకు వివిద శాఖల్లో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం విదితమే. సబ్ ఆన్స్ పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలకై ప్రలిమినరి పరీక్షలో ఉత్తీర్ణత సాదించిన అభ్యర్థులు ప్రస్థుతం ధేహదారుడ పరీక్షకు సిద్దం అవుతున్నారు. అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించడానికి మండలంలోని షోడషపల్లి గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త గడ్డి రవి రేఖ దంపతుల చేయూతతో జెకెఐ బ్లాక్ బెల్ట్ గ్రీహీత, ఫిజికల్ ట్రెనర్ సతీష్‌చే అభ్యర్ధులకు శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ సంధర్బంగా పారిశ్రామిక దంపతులకు అభ్యర్ధులు స్థానిక గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు. మండలంలోని ప్రలిమినరి పరీక్షలో ఉత్తీర్ణత సాదించిన అభ్యర్థులు ధేహదారుడ పరీక్షకు

శిక్షణకోసం 9618524843 కొయ్యడ సతీష్ శిక్షకులుకు సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

## మృతుని కుటుంబానికి బిజేపి చేయూత

కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త



కాటారం మండలంలోని దేవ రాంపల్లి గ్రామంలో అనా రోగ్యంతో మృతి చెందిన అన్నవేని ధర మ్మయ్య కుటుంబ సభ్యులను కాటారం బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి పరామర్శించారు. బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సూచనల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి 25కిలోల బియ్యంను అందజేశారు. వారివెంట భూతు అధ్యక్షుడు మల్కా మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలి

ఏటూర్‌నాగారం, నవంబర్ 20, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షులు వనపురం సారయ్య, కార్యదర్శి ఎండి యాకూబ్ పాషాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గోగుపల్లి కొనుగోలు సెంటర్‌ను ఆదివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సారయ్య మాట్లాడుతూ చిన్న బోయినపల్లి, శివాపురం, షాపల్లి, రొయ్యూరు, రామన్నగూడెం, తదితర గ్రామాలలో గత 20 రోజులుగా వరి కోతలు ( పారంభమైనప్పటికీ ఎక్కడా కూడా కొనుగోలు కేంంద్రాలు ప్రారంభించలేదన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించి పంటను వరి కోత యంత్రాలతో కోయించి సిద్దం చేశారని, కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించకపోతే రైతులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. అకాల వర్షాలను కూడా దృష్టిలో ఉంచుకొని ప్రతి సెంటర్‌కు 100 నుంచి 150 వరకు టార్పలిన్‌టను అందుబాటులో పెట్టాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులు సర్టిపై చేసిన ధాన్యానికి మిల్లర్లు ఎటువంటి కోతలు విధించకుండా కొనుగోల సెంటర్ ఇంచార్జి బాధ్యత వ హించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కనుకుల వెంకన్న, గునుకుంట్ల భీమయ్య, పూనెం స్వామి, ఎలకవెల్లి శ్రీను, పోరెడ్డి సరిత, సుంకర సుజాత, తీగల పద్మ,యానాల సమ్మిరెడ్డి, వి. సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత

### ముగ్గురిపై కేసు నమోదు

ఐనవోలు,నవంబర్20,ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న ఆరు ఆవులను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వె ంకన్న ఆదివారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గీసుకొండ మండలంకొమ్మాల గ్రామ అంగడి నుండి టాటాఏసి ట్రాలీలో ఆరు ఆవులను వదశాలకు పున్నేలు మీదగా తరలిస్తుండగా శనివారం రాత్రి పట్టుకున్నట్లు తెలిపారు.సదరు ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## మద్యం మాఫియా దోపిడీని అరికట్టాలి

### - ప్రగతిశీల మహిళా సమైఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె పద్మ

బయ్యారం, నవంబర్ 20, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా మద్యం మాఫియా దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతుందని అధిక ధరలు గ్రామాలలో బెల్టు షాపులతో సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాయని ప్రగతిశీల మహిళా సమైఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకె పద్మ అన్నారు. ఆదివారం మండలంలోని భీమ్లా తండ, పందిపంపుల, అల్లీగూడెం గ్రామాలలో మహిళా సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో ఒక క్వార్టర్ బాటిల్‌కు ఎంఆర్‌పి ధరకంటే అదనంగా 50 రూపాయలు వసూలు చేస్తున్నారని, ప్రతి గ్రామంలో 4, 5 బెల్టు షాపులు నడిపిస్తున్నాయన్నారు. ఇలాంటి దోపిడిని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ, మేకపోతుల అరుణ, సర్పంచ్ చింత సుభద్ర, ఈశ్వరమ్మ. నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసి ఏడాది గడిచిరా లభించాయని పరిష్కారం

### -రేషన్‌కార్డు పునరుద్ధరణకు ఎదురు చూస్తున్న బాధితురాలు

### -రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం.. బాధితురాలికి శాపం

చిట్యాల, నవంబర్ 20, ప్రభాతవార్త



రేషన్‌కార్డు పునరుద్ధరించాలని మండలకేంద్రానికి చెందిన పెరుమాండ్ల రాధమ్మ దరఖాస్తు చేసి ఏడాది గడిచినా కూడా ఫలితం లేకుండా పోయింది. దాంతో బాధితురాలు ఏడాదికాలంగా రేషన్ సరుకులకు దూరం కావలసి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో ఉన్న ఫలంగా రికార్డులనుండి తొల గించినట్లు ఉందని బాధితురాలు ఆరోపిస్తున్నారు. తొలగించిన రేషన్‌కార్డు 280210725027011 నంబర్‌ను పునరుద్ధరించాలని గత ఏడాది అక్టోబర్‌లో తాసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసి ఏడాది గడిచినప్పటికి రెవన్యూ అధికారులు తన సమస్యను పరిష్కరించలేదని, నిత్యం కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ కార్యాలయంలోని అధికారులు ఎవరికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్‌లు, జేసీలు తన గోడును ఆలకించి తొలగించిన రేషన్‌కార్డును పునరుద్ధరించి రేషన్ సరుకులు అందేలా చూడాలని బాధితురాలు రాధమ్మ వేడుకుంటున్నారు. ఈవిషయమై తాసీల్దార్‌ను వివరణ కోసం ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## దొంగతనంలో ఓ వ్యక్తిపై కేసు నమోదు

ఐనవోలు,నవంబర్20,ప్రభాతవార్త

దొంగతనం కింద ఓ వ ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న ఆదివారం తెలిపారు.ఎస్సై తెలిపిన కథనం ప్రకారం పున్నేలు గ్రామానికి చెందిని రాయపురం మల్లయ్య ఇంట్లో గత నెల 30వ తేదీన దొంగతనం జరిగింది.బాధితుడు ఇంటి సమీపంలో పందులు మేపుకుంటున్న క్రమంలో అతడి పెద్ద అల్లుడు కీమసారం రమేష్ తోపాటు మరో వ ్యక్తి ఇద్దరు ద్విచక్రవాహనంపై మల్లయ్య ఇంటి ముందు ఉనా ్నరు.ఇది గమనించిన మల్లయ్య అల్లుడిని పిలిచినప్పటికీ తమకు వినపడనట్లుగా వేగంగా వెళ్లారు.బాధితుడు ఇంటికి వచ్చి చూసేసరికి తాళంతో పాటు బీరవా పగలకొట్టి అందులో ఉన్న రూ.30వేల నగదు,మూడున్నర తులాల బంగారం,18 తులాల వెండి లేకపోవడంతో తమ అల్లుడే దొంగతనం చేశాడని నిర్దారించుకున్నాడు.కాగా పలుమార్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో చర్చలు జరిగినప్పటికీ అ ల్లుడు దొంగతనాన్ని ఒప్పుకోలేదు. దీంతో బాధితుడు ఆదివారం ఐనవోలు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పదం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## ఎంపి అరవింద్ ఇంటిపై దాడి చేయడం అమానుషం

చెన్నారావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడి చేయడం అమానుషమని బిజెపి సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లో ఉన్న టిఆర్‌ఎస్ ఎంపి ఇంటిపై దాడి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామనా ్నరు. పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని టిఆర్‌ఎస్ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందన్నారు. ఇప్పటికైనా టిఆర్‌ఎస్ కార్యకర్తలు ఇలాంటి చర్యలు మానుకోవాలన్నారు.

## వరిపొలంలోని కరంటు వైర్లను తొలగించండి

### మాజీ సర్పంచ్ కారుపోతుల పూలమ్మ సత్యం

వెంకటాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :



పాలంపేట గ్రామం రామప్ప గుడి వద్ద ఉన్న వరిపొలంలో తెగిడిన విద్యుత్ వైర్లను కరంటు అధికారులు వెంటనే తొలగించాలని రైతు, పాలంపేట గ్రామానికి చెందిన రైతు, మాజీ సర్పంచ్ కారుపోతుల పూలమ్మ సత్యం విద్యుత్ ఉన్నతాధికారులను కోరారు. రామప్ప ఆయకట్టు వరిపొలంలో రెండు నెలల క్రితం కరంటు సరఫరాలేని విద్యుత్ స్తంబం విరిగిపడి విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ప్రస్తుతం వరిపొలం కోతకు రాగా తెగిపడిన విద్యుత్ వైర్లు ఉండటంతో ఎకరంన్నర వరికోత ఆగిపోయిందని తెలిపారు. గత రెండు నెలలుగా కరంటు అధికారులకు వైర్లు తొలగించాలని తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. విద్యుత్ వైర్లు కారణంగా వరిపొలం కోతకోయలేని పరిస్థితి ఉందని, ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వైర్లు తొలగించాలని ఆమె కోరారు.

## బయ్యారంలో ఉక్కు ప్యాక్టరి ఏర్పాటు చేయాలి

### జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రేషపల్లి నవీన్ డిమాండ్

బయ్యారం, నవంబర్ 20, ప్రభాతవార్త :



మండలంలోని మొట్లతిమ్మాపురంలో ఆదివారం ఏఐటీయుసి మండల ప్రథమ మహాసభ జరగగా ఈ మహాసభకు ఏఐటీయుసీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌రేషపల్లి నవీన్ పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యల కోసం నిరంతరం పనిచేస్తున్న ఏఐటీయుసిని బలోపేతం చేయాలని కార్మికులకు ఎలాంటిఇబ్బంది వచ్చినా తమ సంఘం ముందుండి పోరాడుతుందన్నారు. బయ్యారం ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలనేది ఈ ప్రాంత ప్రజలకుచిరకాల వాంచ అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ప్యాక్టరి విషయంలో కాలయాపన చేస్తు ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని, విభజన చట్టానికి తూట్లు పొడిచారని ఆరోపించారు. త్వరలో జరిగే జిల్లా మహాసభలకు కూడా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షుడు పెరుగు కుమార్, మోకాళ్ల ముసలయ్య, వట్టం పద్మారావు, మందనపు రాజు, గంగరబోయినరాజు, వీరమల్లు, నర్సింహారావు, మహేందర్, లక్ష్మినర్సు, తదితరులు పాల్గొన్నారు.




## బీజేవైఎం వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాపాక ప్రశాంత్

*రాయపర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త*



భారతీయ జనతా యువ మోర్చా(బీజేవైఎం) వరంగల్ జిల్లా కార్యదర్శిగా రాయపర్తి మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన రాపాక ప్రశాంత్‌ను వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోదాసి జిన్నా ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ప్రకటించారు. విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ బాల్యం నుండి స్వయం సేవక్‌గా ఉంటూ జాతీయతే ఊపిరిగా దేశభక్తి ప్రాణంగా దేశసేవ చేస్తూ విద్యార్థి పరిషత్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించాలని తెలిపారు. రాయపర్తి మండల బీజేవైఎం అధక్షులుగా 3 పర్యాయాలు చేయడం జరిగిందని పార్టీకి చేసిన సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగిందని అన్నారు. ఎన్నికకు సహకరించినటువంటి జిల్లా అధ్యక్షులు జిల్లా ఇంచార్జి ప్రధాన కార్యదర్శులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. తన బాధ్యతను స్వీకరించి రాబోవు కాలములో పార్టీని అభివృద్ధి పథములో నడిపించుటకు ముందుంటానని అన్నారు.

## రైతులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

*రాయపర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొండూరు, కొలన్ పల్లి, కేశవపురం గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నదాతలు ఆనందంగా ఉండేందుకు అన్నదాతలు పండించిన ప ంటకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. రైతు సంక్షేమమే తెలంగాణ సర్కార్ ధ్యేయం అన్నారు. రైతు బంధు, రైతు భీమా, కాళేశ్వరం ప్రాజెక్టు, 24 గంటల కరెంట్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ జిల్లా నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, సర్పంచ్ చిలుముల ఎల్లమ్మ యాకయ్య, ఎంపీటీసీ చిర్ర ఉపేందర్, బానోత శ్వేత సభాష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*రాయపర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతు హామ్యనాయక్ రాపాక సత్యనాయణ ఆద్వర్యంలో ఆదివారం ఆరు మండలాల పార్టీ అద్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి, పెద్దవంగ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, దేవరుప్పుల మండల పార్టీ అద్యక్షులు పెద్ద కృష్ణమూర్తి పాలకుర్తి మండల పార్టీ అద్యక్షులు గిరిగాని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటాం

### -టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గారే వెంకటేష్

*రాయపర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకుంటామని టీఎంపీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గారే వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఛలో ఢిల్లీ డిసెంబర్ 8న జంతర్ మంతర్ వద్ద మాదిగల మహా ధర్నా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ప్రతి మాదిగ కుటుంబం నుంచి ఇద్దరు చొప్పున బచలుదేరి రావాలని, కేంద్ర ప్రభుత్వంతో తాడో పేడో తెలుచుకుందాం, మాదిగ జాతీ సత్తా ఏంటో చూపిద్దాం అని బీజేపీ, కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోయే శీతకాల పార్లమెంట్ సమావేశంలో ఎసీ ్స వర్గీకరణ బిల్లును చట్ట భద్రతా కల్పించి అమలు చేయాలని తెలిపారు. మాదిగా సమాజాన్ని మోసం చేస్తున్న బీజేపీ పార్టీలో మాదిగలు పనిచేయ్యోద్దని, ఆ పార్టీని మన రాష్ట్రంలో రాజకీయంగా సమాధి చేస్తామని చెప్పారు. ఛలో ఢిల్లీ డిశంబర్ 8న మాదిగల మహాదర్నా కార్యక్రమానికి మాదిత జాతి ముద్దు బిడ్డలందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఐత రామచందర్, రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు ఇంజం సాంబయ్య, రాష్ట్ర యువసేన కోఆర్డినేటర్ గారే సందీప్, వరంగల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల వెంకట సాయిలు, వరంగల్ జిల్లా యువసేన అధ్యక్షులు ఆకులపెల్లి రవి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి జోసెఫ్, గారే సంపత్, గారే భాస్కర్, గారే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ వద్ద ఆదివారం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం 6వ రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్‌ను ఏరియా బ్రాంచి కార్యదర్శి గద్దల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఉప్పుతల నర్సింహారావు, దామల్ల లక్ష్మణ్, సత్యనారాయణ, పుల్లయ్య, పూర్ణ, లవకుమార్, మీరా హుస్సేన్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్20:*

మణు గూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు లబ్ధి దారులకు అంద జేశారు. మణుగూరు మండలానికి చెందిన రవికిషోర్‌కు రూ.1లక్ష, అబ్ర హంకు రూ.60వేలు నగదు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, వట్టం రాంబాబు, జి.కోటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

*మణుగూరు రూరల్,నవంబర్ 21 ప్రభాతవార్త:*

అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి అని పేదలకు వరంగా మారిందని జడ్పిటిసి పోశం నర్సింహారావు, కూనవరంగ్రామ సర్పంచ్ ఏనిక ప్రసాద్‌లు అన్నారు. ఆదివారం మణుగూరు మండలం కూనవరం గ్రామానికి చెందిన సోలం కామరాజు అనే లబ్ధిదారుడికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం విప్, రేగాకాంతారావు ఆదేశాల మేరకు రూ.16000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సీఎం సహాయనిధి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆపద సమయాల్లో సీఎం సహయనిధి ఆపద్బాంధవుడిలా ఆదుకుంటుందన్నారు. ఈ కార ్యక్రమంలో జిల్లా ఎంపిటిసిల సంఘ ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు, ముత్యంబాబు, జావిద్ పాష తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

*అశ్వాపురం,నవంబర్20,ప్రభాతవార్త.*

కార్తీకమాసం ముగింపుదశకు రావడంతో ఆదివారం మండలపరిధిలోని నెల్లిపాకబంజరలోని శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, అమ్మగారిపల్లిలో వున ్న ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. భక్తులు భక్తి, శ్రద్దలతో శాస్రోక్తంగా పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. సామూహిక వ్రతాలు అమ్మగారిపల్లిలో 11జంటలు, నెల్లిపాకబంజరలో 20జంటలు పూజలో పాల్గొన్నట్లు ఆలయ పూజారి పరాంకుశం కృష్ణమాచార్యులు తెలిపారు.

## నిరుపేద వధువుకు ముస్లిం, మైనారిటీ సంక్షేమసమితి ఆర్థికసాయం

*అశ్వాపురం,నవంబర్20,ప్రభాతవార్త.*

కొత్తగూడెంలోని లక్ష్మీదేవిపల్లిలో నేడు వివాహం జరుగనున్న నిరుపేద కుటుంబానికిచెందిన షేక్ షబ్బీర్ కుమార్తె షేక్ సాబియా (వధువు)కు ఆదివారం ముస్లిం, మైనారిటీ సంక్షేమ సమితి 6500రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.

# విద్యార్థినికి ఆర్థిక సహాయం

*రాయపర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త*

ఎంఇపిఏ జనగామ జిల్లా ఆధ్వర్యంలో రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన శాస్త్రబోయిన శ్రావణి ముదిరాజ్ జెఎన్‌టియు సిరిసిల్ల కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న పేద ముదిరాజ్ బిడ్డకు కాలేజి ఫీజు విషయంలో ఆర్థిక సహాయం 20వేలు అందించిన జనగామ జిల్లా కార్యవర్గం డాక్టర్ లెఫ్టినెంట్ కల్నాల్ మాచర్ల బిక్షపతి కార్యక్రమంలో మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, ఎందుగదల అవసరమన్నారు. ముదిరాజ్ బిడ్డలు రాజకీయ ఎదుగులకు సహకరించాలన్నారు. రాభోయే ఎన్నికల్లో రాజ్యాధికారం దిశలో అడుగులు వేయాలి. 14 శాతం ఉన్న ముదిరాజ్‌లకు చట్ట సభల్లో ప్రవేశం కల్పించాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా విద్యా విషయంలో ఎప్పుడు సహాయం కావాలన్నా సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇవోపిఎ సీనియర్ నాయకులు పిట్టల కుమార్, పెండ్యాల శ్రీనివాస్, కీర్తి వీరేందర్, అసిస్టెంట్ ప్రొఫేసర్ చీటూరు నర్సింహులు, ముదిరాజ్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష , రాయపర్తి గ్రామ పార్టీ టిఆర్ఎస్ అద్యక్షులు ముద్రబోయిన సుధాకర్, దయాకర్, సందీప్, రాయపరి ్త మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.




## పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమం

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*



పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ఐ/ పీసీ అభ్యర్థుల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మినీ స్టేడియంలో ఆదివారం ప్రారంభించారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం గౌండ్ ప్రాక్టీస్.. నిష్ణాతులైన ఫిజికల్ ట్రైనర్లచే కోచింగ్ ఏర్పాటు చేశారన్నారు. ఎవరైనా కోచింగ్ కావలసిని వారు తమ తమ పోలీస్ స్టేషన్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు.

## దుప్పట్లు పంపిణీ

*ఆలేరు టౌన్, నవంబర్ 20,*



ప్రభాతవార్త ఆలేరు పట్టణానికి చెందిన ప్రదీప్ బీరుకూరి వృత్తి రీత్యా నైజీరియాలో ఉంటూ , బిరుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సొంత ఇల్లు లేకుండా, రోడ్డుకు ఇరువైపులా నివసిస్తున్న యాచకులకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నేరాళ్ల పరమేశ్వర్,ఆలూరి ప్రార్ధంత్,గన్నాపురం గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసి క్రీడా కారులకు బాసటగా నిలవాలి

*సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ఆది వారము రోజు పట్టణంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాల మైదానంలో నల్గొండ -సూర్యాపేట జిల్లాల మధ్య అండర్ -14 క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ము ఖ్య అధితి గా ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ క్రికెట్ క్రీడా కారుడు ,34 వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ గారు పాల్గొని క్రికెట్ మ్యాచ్‌ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా క్రికెట్ మ్యాచ్ కు మంచి గుర్తింపు వున్నదని క్రీడాకారులను ప్రోత్స హించాలసిన బాధ్యత అందరి పై ఉన్నదన్నారు,క్రీడాకారులకు కావలసిన మౌళిక సదుపాయాలు ,క్రీడా ప్రాగణము ,సూర్యాపేట జిల్లా కు స్పోర్ట్స్ స్కూల్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ హెడ్ కోచ్ వి.సుధాకార్,సీనియర్ క్రికెటర్స్ ఎస్.కె.వుస్మాత్ ,సునీల్ ,మణికంఠ,హాలామిన్, క్రీడా కారులు. నల్గొండ క్రీడా కారుడు సిద్ధార్థ 33 రన్స్ ,సూర్యాపేట క్రీడా కారుడు సాయి యెష్వంత్ 41 రన్స్ చేశారు. నల్గొండ టీం విజయం సాధించినది.



## పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ జనసైనికుడి బైక్ యాత్ర

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్‌లో నర్సంపేట జన సైనికుడి బైక్ యాత్ర దీపక్ అభినందిస్తూ ఫోన్ సంభాషణ ద్వారా పలు జాగ్రత్తలు, సూచనలు చేస్తూ ఈ విషయాన్ని పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్‌గౌడ్ తెలిపిన నియోజకవర్గ నాయకుడు శివకోటి యాదవ్ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ నాయకుడు శివకోటి యాదవ్ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ బుదరావుపేట గ్రామానికి చెందిన జన సైనికుడు గుండెగాని దీపక్ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూడాలని కోరికతో రాభోయే రోజుల్లో ఎన్నికల్లో జన సేనా పార్టీ అఖండ విజయానికి తన వంతు కృషిగా ఆంధ్రప్రదేశ్ ఉన్న జన సైనికులను ఉత్తే పరిచే విధంగా వారిలో ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా జన సైన బైక్ యాత్రను చేపట్టడం జరిందన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన దొంతి

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

పట్టణంలోని ద్వారకపేట ఎంఏఆర్ గార్డెన్స్‌లో ఆదివారం జిల్లా యువజన కాంగ్రెస్ నర్సంపేట పట్టణ మాజీ యువజన కాంగ్రెస్ నర్సంపేట పట్టణ మాజీ యువజన కాంగ్రెస్ అద్యక్షుడు కోల చరణ్‌గౌడ్- శిరీష దంపతుల కూతురు సహస్రగౌడ్- కుమారుడు మన్వితగౌడ్‌ల నూతన వస్త్రలంకరణ దోతి కట్టించుట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే దొంది మాధవరెడ్డి, హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పీర్ట కన్వీనర్ త్కళ్లపెల్లి రవీందర్‌రావు, నర్సంపేట



మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, బత్తిని రాజేంరద్, వేముల సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామికి పూజలు

*నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ ఆధ్వర్యంలో స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా చింతల నిరంజన్, అక్షయ్, ప్రత్యుష చందన్, తక్కళ్లపెల్లి లక్ష్మి, చలపతిరావు, వనజ యుగేందర్, భవాని, శ్రీనివాసరావు, కమటాల వనజ బుచ్చయ్యలు ఆదివారం మహా అన్నదాతలు, కానుగంటి వెంకటేశ్వర్లు, రాణి, డాక్టర్ భవాణి భార్గవి, పల్లెపాటి వివేక్, ప్రీతి, అమెరికా వాస్తవ్యులు దుగ్గాల దేవేంద్రరావు, దుర్గం రాజమని వెంకటేశ్వర్లు, తక్కళ్లపల్లి ప్రభావతి



వెంకట్రావు, పరమస్తు ఆండాలమ్మ కీర్తిశేషులు నరసింహామూర్తి దోమ మానస మాదురి రామచందర్ దుర్గా ప్రసాద్ మహేశ్వరి అనిల్‌కుమార్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

*భీమదేవరపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త*

మృతుల కుటుంబాలను మాజీ మంత్రి ఇనగాలపెద్దిరెడ్డి పరామర్శించారు. ఆదివారం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కట్కూరు గ్రామానికి చెందిన భూపాల్‌రెడ్డి ముత్తారం గ్రామానికి చెందిన హోంగార్డ్ రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు నవాబ్ పాషా కొప్పూరు సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య కొత్తకొండ దేవస్థానం డైరెక్టర్ ఎల్తూరి ప్రభాకర్ వంగ మల్లన్న రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెవైఎం ఉపాద్యాక్షునిగా సాంబారి కిషోర్, కోకన్వీనర్‌గా పసునూరి శివ

*వరంగల్ ప్రభాతవార్త నవంబర్20:*

వరంగల్ జిల్లా బిజెవైఎం ఉపాద్యాక్షునిగా ఖిలావరంగల్ మండలం మామునూర్ గ్రామానిక చెందిన యువనాయకుడు సాంబారి కిషోర్‌ను, వర్ధన్నపేటకు చెందిన పసునూరి శివను నియమిస్తూ వరంగల్ జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు గోధాసి చిన్న ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా గోదాసి చిన్న మాట్లాడుతూ బిజెపిలో కుష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం లబిస్తుందని అన్నారు. పార్టీలో యువజన విభాగంలో అవకాశాన్ని కల్పించిన బిజేవైఎం జిల్లా అధ్యక్షునికి, రాష్ట్ర జిల్లా నాయకులు బండి సాంబయ్య యాదవ్, బన్న ప్రభాకర్, మాదిరెడ్డి దేవెందర్ రెడ్డి, మల్లాడి తిరుపతి రెడ్డి, జలగం రంజితన లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. మాపై నమ్మకంతో ఇచ్చిన భాద్యతలు నమ్మకంతో నెరవేర్చుతామని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి ఏస్తామని తెలిపారు.

## గాడి తప్పుతున్న ఉపాధ్యాయులు

*మోతె, నవంబర్ 20, ప్రభాతవార్త*

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులు చేయవలసిన ఉపాధ్యాయులు తమ ప్రవర్తనతో గాడి తప్పుతున్నారు. గతంలో ఎస్ఎస్సి పరీక్షల సందర్భంగా విద్యార్థినిపై అఘత్యం చేసిన విషయం మరువక ముందే సూర్యాపేట జిల్లా కేంద్రంలో నెంబర్ 2 స్కూల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన బీఈడీ చాత్రపాధ్యాయురాలతో ఫోన్లో అసభ్యంగా మాట్లాడుతున్న విషయం ఉపాధ్యాయురాలు తల్లి తల్లిదండ్రులకు తెలియజేయడంతోడి .దీంతో ఉన్నతాధికారులు ఆ ప్రధానోపాధ్యాయున్ని సస్పెండ్ చేయడం జరిగింది. ఇది మరువక ముందే తాజాగా సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో కొన్ని నెలలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అదే పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయురాలతో పాఠశాల విద్యార్థుల ముందు తరగతిలోకి వెళ్లి అశ్లీలతకు పాటుపడుతున్నారు . చిన్నపిల్లల ముందే విద్యార్థులను కాపలా ఉంచి బడిలో బరితెగిస్తున్నారు .దీంతో విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదవలేమని ఆ ఉపాధ్యాయులు మాకొద్దంటూ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు .దీంతో ఇటీవలె ప్రధాన ఉపాధ్యాయుడు ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాలలో అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్న మీరు పాఠశాలకు రావద్దంటూ సమావేశంలో తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడిని నిలదీసి హంగామా సృష్టించారు. ు .అయినప్పటికీ ఆ పాఠశాల ఉపాధ్యాయుని మీరు చూశారా మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా ఉంటే ఫిర్యాదు చేసుకోండి అంటూ చెప్పడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు .దీంతో ఆ గ్రామంలో ఎక్కడ చూసినా పాఠశాలలో జరుగుతున్న అనైతిక కార్యక్రమాల గురించి చర్చ జోరుగా జరుగుతుంది. పాఠశాలల ను పర్యవేక్షించాల్సిన జిల్లా విద్యాధికారి కస్తూర్బా స్కూలు మహిళా ఎస్ఓ తో మాట్లాడిన మాటల తో వివాదంలో చిక్కుకున్నారు. ఆడియో టేపు మహిళ ఎస్ ఓ తో చాలా సన్నిహితంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిని తిట్టుతూ నీకు అండగా ఉంటాను అంటూ అక్రమాలకు పాల్పడిన మహిళా ఎస్ ఓ తో మాట్లాడిన మాటలు సామాజిక మాధ్యమాలలో ఆడియో వైరల్ అవుతుంది. పాఠశాలలను పర్యవేక్షణ చేయవలసిన డీఈఓ పరిస్థితి ఇలా ఉంటే ఉపాధ్యాయుల పరిస్థితి ఇంకా అద్వానంగా మారిందని,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జరిగిన సంఘటన పై విచారించి డీఈవో ను, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

## దళిత బంధు ఇవ్వాలని ప్రైవేటు టీచర్ వేడకోలు

**ఆవేదనను అర్థం చేసుకోరా**

**30 ఏళ్లుగా ప్రైవేటు టీచర్‌గా**

**ఇల్లు లేదు, స్థిరాస్తులు లేని నిరుపేదను**

*ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :*

తాను చదువుకున్న నిరుపేద కుటంబానికి చెందిన వాడిని తనకు దళిత బంధు కేటాయించాలని కోరినా ఫలితం లేదని ములుగు మండలంలోని బరిగలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి బాబు అనే ప్రైవేటు టీచర్ ఆవేదన చెందుతున్నారు. తాను ఎవరిని కలిసినా పట్టించుకోవడంలేదని చివరికి జిల్లా కలెక్టర్‌ను కలిసినప్పటికీ నా చేతిలో లేదని, అది రాజకీయ నాయకుల చేతిలో ఉందని అంటున్నారని తెలిపారు. నేను 30 సంవత్సరాలుగా ప్రైవేటు స్కూల్ టీచర్‌గా పనిచేస్తున్నానని, తనకు నివసించడానికి ఇల్లు లేదని, ఆస్తులు లేవని, ఇప్పటి వరకు అద్దె ఇంటిలోనే నివసిస్తున్నానని తెలిపారు. తాను ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను తీసుకోలేదని ఆయన వివరించారు. తాను డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ప్రజాప్రతినిధుల దగ్గరకు వెళ్తే అది కేవలం పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు, పార్టీ జెండాలు మోస్తున్న సీనియర్ నాయకులకు మాత్రమేనని అంటున్నారని తెలిపారు. లేదంటే రూ. 2 లక్షలు ఇచ్చిన వారికి ఇస్తామని పేర్కొంటున్నారని నిస్సిగ్గుగా తెలుపుతున్నారని బాబు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నేను రాష్ట్ర ముఖ్యమంత్రికి రెండు సార్లు తెలిపాను అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదని అన్నారు. మాలాంటి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందవా ? అందనివ్వరా ? మేము ఓటు వేయమా ? కరోనా సమయంలో ఉపాధ్యాయ వృత్తిని మరిచిపోయి మనసు చంపుకొని రోడ్ల వెంట మాస్కులు, శానిటైజర్లు అమ్ముకొని జీవనం సాగించామని వివరించారు. మరికొంత మంది ప్రైవేటు ఉపాధ్యాయులు కూలీనాలీ చేసుకొని కుటుంబాన్ని పోషించుకున్నారని, మా పరిస్థితిని చూసి రాష్ట్ర ప్రభుత్వం 2 వేల రూపాయలు, 25 కిలోల బియ్యం ఇచ్చారని ఆయన తెలిపారు. తనకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు దయతలచి దళిత బంధు ఇప్పించాలని ప్రైవేటు స్కూల్ టీచర్ నాగెల్లి బాబు కోరారు.

## ఈ భవనాలకు మోక్షం ఎప్పుడో ....?

**-అదనపు గదులు లేక కళాశాల బాలికల అవస్థలు**

**-ఒకే భవనంలో విద్యాబోధన హస్టల్ నిర్వహణ**

**-పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఐటిడిఏ అధికారులు**

**-లక్షలతో నిర్మించి భవనాలను లక్షణంగా వదిలేశారు**

**-మండల కేంద్రంలో ఇలా ఉంటే మారుమూల పాఠశాలలు ఎలా ఉంటాయో ..?**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఆశ్రమ పాఠశాలలో అదనపు గదుల కోసం తాడ్వాయిలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసిన భవనాలు పనుల ఉద్దంతం ఇది. ఈ భవనాల నిర్మాణాలకు మోక్షం ఎప్పుడోనని గిరిజన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా బాలికల కళాశాలకు దోహదపడిన హస్టల్ భవనాన్ని మరమ్మత్తులు చేయకుండా గాలికి వదిలెను. ఈ పనులు అసంపూర్తిగా ఉన్నాయని ఆరోపణలు వస్తున్నాయి. భవనం చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచి, పైకప్పు శిథిలావస్థకు వచ్చి సిమెంట్ పెళ్ళలు రాలి పడుతున్నాయి. ఆదివాసీ బాలికల కళాశాలకు హస్టల్ భవనం లేకపోవడంతో విద్యాభోధన చేసే భవనంలోనే హస్టల్‌ను నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంగా అదనపు గదుల కొరత మూలంగా అవస్థలు పడుతున్నారు. ఐటిడిఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇంటర్ మొదటి, రెండు సంవత్సరాల బాలికలు పడే అవస్థలు అన్ని, ఇన్ని కాదని వాపోతున్నారు. విద్యాప్రగతిలో కళాశాల బాలికలు ఎంతో ప్రతిభావంతులుగా ఎదుగుతున్నారని ప్రజాప్రతినిదులు అంటున్నారు. అక్టోబర్‌లో ఐటిడిఏ పీవో కళాశాలను సందర్శించగా సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్ళామని అన్నారు. ఇంటర్‌మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను తాడ్వాయిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్ళి రాయాల్సి వస్తుందని అంటున్నారు. హస్టల్ వసతికి పక్కన గల భవనాన్ని మరమ్మత్తులు చేయించి మరుగుదొడ్ల మరమ్మత్తు, కరెంటు సౌకర్యం, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు. ఐటిడిఏ పరిధిలో నెలకొల్పిన వేరే గ్రామాల కళాశాలలకు ఇలాంటి దుస్థితి ఏర్పడలేదంటున్నారు. మండల కేంద్రంలోని భవనాలు ఇలా ఉంటే మారుమూల గ్రామా లలోని పాఠశాల భవనాలు ఇంకా ఎలా ఉంటాయోనని ప్రశ్నిస్తున్నారు.



## అధ్వానంగా మారిన హైవే రోడ్డు

**-రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా కందకాలు**

**-ఒకవైపున ఇసుక లారీలు .. మరోవైపున గుంతలు**

**-రోడ్డుపై నడవాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవాల్సిందే..**

**-సంబంధిత శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు**

**-తాడ్వాయిలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన గుంతలు**

**-రోడ్ల పనులకు కోట్లు వెచ్చించినా లక్షం నెరవేరలేదు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

తాడ్వాయి - పసరా వరకు గల హైవే రోడ్డు అధ్వానంగా మారింది. మండల కేంద్రంలో గల తాడ్వాయిలోని చింతలమోరి నుండి తాడ్వాయి ఊరి చివరి వరకు రోడ్డుకు ఇరువైపులా కందకాలు ఏర్పడ్డాయి. ప్రయాణికులు నడవలేని విధంగా ప్రమాదకరంగా మారాయి. నిత్యం రోడ్డుపై గ్రామస్తులు ప్రయాణికుల రద్దీతో నెలకొంటుంది. ప్రధాన రహదారి అయినందున వందలాది ఇసుక లారీలు వెళ్తుండగా మరోవైపున ఆర్టీసీ బస్సులు చిన్న చిన్న వాహనాలు వెళ్తున్నాయి. మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రానికి వచ్చిన గ్రామస్తులు రోడ్డుదాటాలంటేనే ప్రమాదాలు జరిగే విధంగా ఉండడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్ళాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాల నుండి కెనరా బ్యాంకు వరకు రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున కందకాలు ఏర్పడ్డాయి. అదేవిధంగా చింతలమోరి నుండి హరితహోటల్ వరకు ఏర్పడిన కందకాలతో వాహనాలు బోల్తా పడి తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులు రోడ్డు దాటాలంటేనే వాహనాలు ఎదురుగా రావడంతో రోడ్డు దిగుతున్న సమయంలో కందకాలు పడి కాళ్ళు, చేతులు ఇరిగి గాయాలు అవుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలాకాలంగా ఈ కందకాలను పంట్టించుకున్న దాఖలాలు లేవంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు చూసినప్పటికి కందకాలు పూడ్చకుండా వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపుల గల కందకాలను మరమ్మత్తులు చేసేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అయినప్పటికి పనులు చేపట్టిన కంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేయడంతో భారీ వర్షాలకు మట్టంతా కొట్టకుపోయి కందకాలు ఏర్పడుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కై రోడ్డు పనులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.








## బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు

**నేడు బహుమతుల ప్రదానం**

**డిడబ్ల్యుఓ ఇ. ప్రేమలత**

*ములుగు, నవంబర్ 20, ప్రభాతవార్త :*

బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా ములుగు జిల్లాలోని 9 మండలాలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా సంక్షేమ అధికారిణి ఇ. ప్రేమలత తెలిపారు. ఈ వారం 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు పాఠశాల విద్యార్థులకు బాలల హక్కులు, బాలలకు సంబందించిన పలు విషయాలపై వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, కిషోర బాలికలకు, మహిళలకు రంగోలి పోటీలను నిర్వహించడం జరగిందని ఆమె పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన నాన్ ఏజెన్సీ విజేతలకు ఈ నెల 21 న ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని ఆమె తెలిపారు. అలాగే ఏజెన్సీ మండలాల విజేతలకు ఐటిడిఏ పీఓ అంకిత్ చేతుల మీదుగా ఏటూరునాగారం ఐటిడిఏలో బహుమతులు ఇస్తారని ఆమె పేర్కొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఎన్ఎంకు సన్మానం

*వెంకటాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో 15 ఏళ్లుగా ఏఎన్ఎంగా పనిచేసి పదోన్నతిపై స్టాఫ్ నర్స్‌గా వెళుతున్న ఏఎన్ఎం జ్యోతిని అడవిరంగాపురం సర్పంచ్ మేకల మహేందర్ ఆదివారం ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతి మేడం ఈ ప్రాంత ప్రజలకు నిరంతం అందుబాటులో ఉంటూ సేవలందించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. చందన, పంచాయతీ కార్యదర్శి గడల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బాషబోయిన శ్రీలత జ్ఞానేందర్, పిహెచ్ఎన్ పి. శోభ, ఏఎన్ఎం శోభారాణి, ఆశాలు పూర్ణ, లలిత, శ్రీమతి, మాధవి, అంగన్‌వాడీలు మంజుల, దివ్య, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## రూపుదిద్దుకుంటున్న గ్రామీణ గ్రంథాలయం

*వెంకటాపూర్, నవంబర్ 20, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలోని గ్రామీణ గ్రంథాలయం రూపుదిద్దుకుంటుంది. గతంలో గ్రామానికి చెందిన




విద్యావంతులు, ప్రజాప్రతినిధులు, మేధావులు స్వచ్ఛందంగా గ్రంథాలయం ఏర్పాటు చేసుకొని సుమారు 15 ఏళ్ల నిర్వహించారు. అనివార్య కారణాల వలన గత కొద్ది సంవత్సరాలుగా గ్రంథాలయం మూతపడింది. దీనితో గ్రామానికి చెందిన యువకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసుకొని తిరిగి గ్రంథాలయం పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పాత భవనాన్ని రిపేర్లు చేస్తున్నారు. వీలైనంత త్వరగా గ్రంథాలయాన్ని ప్రారంభించేందుకు కమిటీ సభ్యులు మంచి లక్ష్యంతో ముందుకు పోతున్నారు.

## ఎరుపెక్కిన జనగామ..! కదం తొక్కిన కార్మిక లోకం..!!

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ : సీఐటీయు జనగామ జిల్లా మూడవ మహాసభ సందర్భంగా ఆర్టీసీ చౌరస్తానుంచి నెహ్రూపార్కు కామాక్షి ఫంక్షన్‌హాల్ వరకు సీఐటీయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది కార్మికులతో ఆదివారం కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణమంతా ఎరుపుమయమైంది. కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో తాడిశెట్టి శంకరయ్య నగర్‌లో బొట్ల శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్, గాడి సుభాషిని అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్య అతిథిగా సీఐటీయు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు హాజరై మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సారధిగా సీఐటీయు నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చిందని, దీంతో కార్మిక వర్గానికి ప్రమాదం పొంచి ఉందని, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులు ఐక్యంగా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని వంగూరు రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 73షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని జీవోలు జారీచేయాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికులు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులు గ్రామపంచాయతీ మున్సిపల్ స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారంకోసం భవిష్యత్‌లో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలో ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణను జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర నాయకులు పి.శ్రీకాంత్, వై.సోమన్న, సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా నాయకులు సుంచు విజేందర్, జోగు ప్రకాష్, చిట్యాల సోమన్న, కొడెపాక యాకయ్య, పొదల నాగరాజు, అపరాధపు రాజు, అన్నబోయిన రాజు, బాలరాజుయాతం సమ్మయ్య, నారోజు రామచంద్రం, రామ్‌నారాయణ, బత్తిని వెంకన్న, బస్వ రామచంద్రం, బూడిద ప్రశాంత్, తాండ్ర ఆనందం,మల్లేశ్ రాజుతోపాటు వివిధ రంగాల నుంచి మండలాల నుంచి కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.







## వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

**భూపాలపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావ్ పిలుపు ఇచ్చారు. భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ సమావేశం బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ కొక్కుల తిరుపతి అధ్యక్షతన మంజూర్‌నగర్‌లో జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు బి వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా బి వెంకట్రావ్ మాట్లాడుతూ సింగరేణిలో త్వరలో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేసి సింగరేణిలో మరో సారి గులాబి జండాను ఎగురవేయాలని సూచించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన అనంతరం సీఎం కేసీఆర్ గత ఎన్నికల్లో గని కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు చేసి దేశంలో బొగ్గు పరిశ్రమలో ఎక్కడ లేని విధంగా సదుపాయాలు, సౌకర్యాలు కల్పించటం జరిగిందని అన్నారు. సింగరేణిలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ ద్వారా కార్మికుల కుటుంబాల వారసులు ఉద్యోగ అవకాశం కల్పించటం వలన సుమారు 11 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం లభించిందని, ఇందుకు సీఎం కేసీఆర్‌కు కార్మిక కుటుంబాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అదే విధంగా కార్మికుల సంక్షేమంను దృష్టిలో పెట్టుకొని మెడికల్, డిపెండెంట్ ఉద్యోగాల అర్హత వయస్సును 35 నుండి 40 ఏళ్లకు పెంచాలని సీఎం కేసీఆర్‌ను కోరగా త్వరలో సర్క్యూలర్ జారీ కానుందని వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగా పలు కేటగిరిలలో యాక్టింగ్ చేస్తున్న వారందరికి త్వరలో ప్రమోషన్ అవకాశం కల్పించటం జరుగుతుందని, సింగరేణి కార్మికుల మారు పేర్లను త్వరలో మార్చటం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. మైనింగ్ స్టాఫ్‌లో అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు సూటబుల్ జాబ్ ఇవ్వాలని, సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో టీబీజీకేఎస్ ముందున్నదని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో అమలు చేయటంతో పాటు ఇతర సమస్యలను సైతం పరిష్కరించామని వెల్లడించారు. సింగరేణి సంస్థలో ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా టీబీజీకేఎస్ గెలుపు ఖాయమని అన్నారు. బొగ్గు రంగ పరిశ్రమలో 10వ వేతన ఒప్పందం గడువు ముగిసి 18 మాసాలు గడచినా యాజమాన్యం వేతన సవరణ చేయటంలో జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఈ క్రమంలో సింగరేణి కార్మికులు వేతనాలు, అలవెన్స్‌లు 24 శాతం నష్టపోతున్నారని అన్నారు. కోలిండియా యాజమాన్యం వేతన ఒప్పందంను అమలు చేయటం కోసం జాతీయ కార్మిక సంఘాలు ఎందుకు ఒత్తిడి చేయటం లేదని ప్రశ్నించారు. సింగరేణిలో జాతీయ కార్మిక సంఘాలు కార్మికులు సాధించుకున్న హక్కులను హరించివేసాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల సదుపాయాలు మెరుగుపడ్డాయని, రానున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించుటకు సిద్దంగా ఉన్నారని వెంకట్రావ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు , బ్రాంచ్, పిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థినీలు



**చెన్నారావుపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**

స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులం విద్యార్థినీలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురుకులం ప్రత్యేకాధికారిని ఎం.జ్యోతి తెలిపారు. వరంగల్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో విద్యార్థినీలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన అంజలి, లక్ష్మి, మౌనిక, సుజాతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు కమల ఆధ్వర్యంలో వీరికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకాధికారిని జ్యోతితో పాటు ఉపాధ్యాయినీలు అభినందించారు.

## గద్ద వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ ప్రధానం



**నర్సంపేట, నవంబర్ 20, ప్రభాతవార్త**

పట్టణంలోని కుమ్మరి కుంట విద్యానగర్ వాస్తవ్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రొఫెసర్ తంగెడ కిషన్‌రావు పర్యవేక్షణలో ప్రస్తుత తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అలిశెట్టి ప్రభాకర్ జీవితం, వారి రచనలు అను అంశంపై పరిశోధనలు చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. గద్ద వెంకటేశ్వర్లు ఈ పరిశోధన పాఠశాల కళాశాల విద్యార్థులకు పరిశోధనలకు ఉపయోగకరంగా బావి యువకులను మేధావులకు ఎంతో ఉపయోపడుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## సూపర్ మార్కెట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త**

మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లో సూపర్‌మార్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఆదివారం ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నగరాలలో లభించే నిత్యావసర వస్తువులను చౌక ధరలకు వినియోగదారులకు అందుబాటులో పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. అనంతరం సూపర్ మార్కెట్ అదిపతి ఆదరి రవి మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ప్రారంభించిన అనంతరం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోదూరి సరోజన ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ స్థానిక సర్పంచ్‌మాడుగుల కొమురయ్య ఎంపీటీసీ అప్పని పద్మ భిక్షపతి మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం మండల సీపీఐ కార్యదర్శి ఆదరి శ్రీనివాస్ దొంగల కొమురయ్య మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆద్వర్యంలో కేక్ కటింగ్



**వరంగల్ ప్రభాతవార్త నవంబర్20:**

ఉమ్మడి వరంగల్ జిల్లా దివ్యాంగుల ఆద్వర్యంలో దివ్యాంగుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే వివాహ వార్శికోత్సవం సంధర్భంగా కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీం మాట్లాడుతూ ఎమ్మెల్యే వివాహ వార్శికోత్సవం సంధర్భంగా 300వందల మంది పేద ప్రజలకు బోజనాలు పెట్టించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే దంపతులు నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ఈ సంధర్భంగా వారు అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబటి రాజేందర్, సంగి సునీత, బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, పాకాల మనోహర్, షబ్బీర్, ఆనంద్, మహేష్, రాజేశ్వర్, సాయిరాం, అశోక్ ఉమ్మడి జిల్లా దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు,

## ఆటపాటలతో దివ్యాంగులకు మానసిక ఉల్లాసం

**నవతెలంగాణ వికలాంగుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.అజీం**



**వరంగల్ ప్రభాతవార్త నవంబర్20:**

ఆటపాటలతో దివ్యాంగులకు మానసిక ఉల్లాసం మనో నిబ్బరం కలుగుతుందని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి.అజీం అన్నారు. డిసెంబర్ 3న అంతర్జాతీయ దినోత్సవం సంధర్భంగా ప్రభుత్వ తరుపున వరంగల్ జిల్లా వికలాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో ఉమ్మడి జిల్లా నుండి దివ్యాంగులు పాల్గొన్నారు. దివ్యాంగులకు అనుకూలమైన ఆటలు నిర్వహించడం జరిగిందని ఈ సంధర్భంగా విజేతలకు డిసెంబర్ 3న అంతర్జాతీయ దినోత్సవం సంధర్భంగా ప్రభుత్వ తరుపున బహుకరిస్తారని తెలిపారు. డిసెంబర్ 3న ఉమ్మడి జిల్లాలనుండి దివ్యాంగులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆశీర్వదించండి రాజన్న పాలన తీసుకువస్తా

**వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయి.**

**3300 కి.మీ పాదయాత్ర ముగించుకున్న**

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్సార్ శర్మిల**

**నడికూడ,ప్రభాతవార్త:**
వైఎస్ రాజశేఖర్ రెడ్డి పథకాలు ప్రజల గుండెల్లో ఇంకా పదిలంగా ఉన్నాయని ప్రజల కోసం పని చేసే పార్టీ రావాలని నున్ను ఆశీర్వదిస్తే మళ్ళీ తెలంగాణలో రాజన్న పాలన తీసుకువస్తానని ప్రజాప్రస్తాన పాదయాత్రలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నడికూడలో మాట్లాడారు.పాదయాత్రలో భాగంగా నడికూడ మండల కేంద్రంలో మాట్లాడారు.మీ రాజశేఖర్ బిడ్డ మీ ఊరుకి వచ్చిందని అపుడు రాజశేఖర్ రెడ్డి ఇదే రూట్ లో పాదయాత్ర చేశారని గుర్తు చేశారు.ప్రజాస్తానం పాదయాత్ర 3300 కిలో మీటర్లు ముగించుకున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించండి తెలంగాణలో మళ్ళీ రాజన్న పాలన తీసుకువస్తానని అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని ప్రస్తుతం తెలంగాణలో సీఎం కేసీఆర్ ఎనిమిదన్నరేళ్ళ కాలంలో పేదలకు చేసిందేమి లేదని అన్నారు.రాజశేఖర్ రెడ్డి చేసిన పథకాలు ప్రజల గుండెల్లో ఇ ంకా పదిలంగా ఉన్నాయన్నారు. రైతులకు రుణమాఫీ,ఉచిత కరెంట్,ఆరోగ్యశ్రీ తో పేదలకు ఉచిత వైద్యం ఫీజు రీయంబర్స్‌మెంట్ తో ఉచిత విద్య అందించడం అలాగే పేదలకు వెంటనే వైద్యం అందేలా 108 అందుబాటులోకి తీసుకువచ్చారు 46 లక్షల మందికి ఇండ్లు కట్టించారు. ఇలాంటి పథకాలు కేవలం వైఎస్ రాజశేఖర్‌టడ్డికే సాధ్యపాడ్డాయన్నారు. తెలంగాణలో ఎనిమిదిన్నర ఏండ్లలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా రెండు సార్లు గెలిచి పేదలకు చేసిందేమి లేదన్నారు.రైతులకు రుణమాఫీ.కేజీ టు పీజి,ఇంటికో ఉద్యోగం నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి,డబుల్ బెడ్రూం,3 ఎకరాల భూమి,రైతులకు ఉచితంగా ఎరువులు అన్నారు ఇందులో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు.అతివృష్టి అనావృష్టితో రైతులు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు రానున్న రాజన్న రాజ్యంలో ఆత్మహత్యలు లేని తెలంగాణ వస్తుందన్నారు.








## శరీరదారుఢ్య పరీక్షలకోసం
# కెయు గ్రౌండ్ పరిశీలన



**వరంగల్ క్రైం ప్రభాతవార్త నవంబర్20:**
ఎస్.టి.సి.పి.సి, ఎస్.ఐ నియామకాలను పురస్కరించుకుని ప్రాధమిక పరీక్షలో ఉత్తీర్ణత సాదించిన అభ్యర్థులకు త్వరలో శారీర ధృఢ పరీక్షలను నిర్వహించే కెయుసి మైదానాన్ని రాష్ట్ర పోలీస్ శాఖ కార్యాలయం నుండి వచ్చిన నిపుణుల బృందం వరంగల్ అదనపు డిసిని వైభవ్ గైక్వాడ్ ఆద్వర్యంలో ఆదివారం క్షేత్రస్థాయిలో పరిక్షించారు. ఇరువై రోజులుగా నిర్వహంచే పరీక్షలను నిర్వహంచే విధానాలపై జిల్లా పోలీస్ అధికారులతో చర్చించారు. అభ్యర్థులు వచ్చిపోయే మార్గాల్లో, ధరకాస్తుల పరిశీలనలో సిసి కెమెరాలు పగడ్బందీగా ఏర్పాటు చేయాలని, లాంగ్ జంప్, షాట్పూట్, 1600 మీటర్ల పరుగు ట్రాక్ నిర్వాహన అధకారులు గీసుకోవాల్సి న మందస్తు చర్యలు, పరీక్షలు నిర్దహించే క్రమంలో అభ్యర్థుల వేలిముద్రలు, దృవపత్రాల పరిశీలన ప్రణాలిక బద్దంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సంజీవ్, ఎసిపి నాగయ్య, కమ్యూనికూషన్ ఇన్స్‌పెక్టర్ రమేష్, ఇటికోర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, కెయుసి ఇన్స్‌పెక్టర్ దయాకర్, నిపుణుల బృందం సభ్యులు శ్రీధర్, డిఎస్పి రాంబాబు, యూసి ఫిజికల్ డైరెక్టర్ దా.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మల్లిఖార్జునుడికి ఘనంగా లక్షబిల్వార్చన

**వేలేర్ ప్రభాతవార్త నవంబర్20:**



కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ గట్టుమల్లిఖార్జు దేవస్తానంలో స్వామి వారికి ఆదివారం ఉదయం విలవిష్టమైన పూజలు, అభశేకాలు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహన అదికారి అద్దంకి నాగేశ్వర్‌రావు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారికి కెండు వందల మంది జంటలతో మహాన్యాస పూర్వక కద్రాభిశేకం పంచామృతాభిశేకం, నిర్వహించిన అనంతరం లక్షభిల్వార్చన ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో స్థానిక జెట్పీటిసి చాడ సరిత విజేందర్ రెడ్డి, మల్లికుదుర్ల సర్పంచ్ గోదాల రాజి రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగారావు, తిరుమల రెడ్డి ధర్మారెడ్డి, నారాయనగిరి గ్రామ సర్పంచ్ కర్ర సోమిరెడ్డి, ఆలయ అర్చకులు విజయ్ శర్మ, మహేష్ శర్మ, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పద్మశాలి కార్తీక మాస వనభోజన మహోత్సవం

**పాల్గొన్న నగర మేయర్, పద్మశాలీలు**

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ఉత్తర కోట మైదానంలో ఆదివారం వరంగల్, హన్మకొండ జిల్లాల పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో పద్మశాలిల కులదైవమైన మార్కండేయ స్వామి ఆశీస్సులతో కార్తీకమాస వనభోజన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి, పద్మశాలి కుల పెద్దలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్, చిప్ప వెంకటేశ్వర్లు, బైరి శ్యాంసుందర్, ఆడెపు వెంకటేష్, పద్మశాలి కుల బంధువులు సుమారు 5వేల మందికి పైగా పాల్గొన్నారు.



## పద్మశాలి కార్తీక మాస వనబోజనానికి కదిలి వచ్చిన కుల బాందవ్యులు

**వనబోజనాలతో ధైవత్వంతో పాటు సంబందాలు మురుగు పడుతాయి**

**పద్మశాలీల ఐకమత్యమే కమ్యూనిటి అభవృద్ధికి సోపాణం**

**వనబోజన సమావేశంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ పద్మశాలి నాయకులు**

**వరంగల్, నవంబర్20:**
కార్తీక వనబోజనాల సంధర్బంగా వరంగల్ ఖిలా ప్రాంగనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలీల ఆద్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా నలు మూలల నుండి పద్మశాలీ కుల భాందవ్యుల నుండి ఆశేష స్పందన వచ్చింది. కార్తీక మాస వనబోజన కార్యక్రమం విజయవంతం చేయాలని గత వారం రోజులుగా కుల భాందవ్యులు నాయకులు చేసిన ప్రయత్నానికి కులస్తుల అదిక సంఖ్యలో పాల్గొని ఐకమత్యం చాటాలని ఇచ్చిన పిలుపును విజయవంతం చేశారు. ఉదయం 9:30కు మహాన్యాస రుద్రాభిశేఖాలు, అనంతరం సాయంకాలం ఐదున్నర వరకు నిర్వహించిన సాదనాసురుల విన్యాసాలు, మార్కెండేయ పురాణం వివిద సాంస్కృత కార్యక్రమాలు పూర్తి అయ్యేవరకు ఓర్పుతో వేచి తిలకించారు. ఈ సమావేశంలో పద్మశాలి నాయకులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా కార్తీక వనబోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనికి ఉమ్మడి వరంగలన జిల్లా పద్మశాలీల సహాయ సహాకారాలు కీలకమని వారికి కుల భాందవ్యులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇలాంటి కార్యక్రమాలతో పద్మశాలీల ఐకృత తెలియడంతో పాటు పద్మశాలీలు పరస్పర కలయికలు సంభందాలు దృఢపడుతాయని అన్నారు, ఈ కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర జిల్లాల నాయకులు మేధావులు, సామాజిక వేత్తలు పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. కార్తీక పురాణం ప్రకారం శివకేశవుల పవిత్రమైన కార్తీక మాసంలో పద్మబ్రాహ్మానులు ప్రత్యేకంగా నిర్వహంచే వనబోజనాల కార్యక్రమం అని తెలిపారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులకు శివకేశవులు ఆశిస్సులు ఉంటాయని సంంత్సర కాలం ఆ శివ పార్వతులు వారి కుటుంబాలను చల్లగా చూదాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మ్యాడం బాబు రావు, నగర మేయర్ గుండు సుధారాణి, వద్నాల నరేందర్, డిఎస్ మూర్తి, ఆడెపు రవిందర్, బచ్చు ఆనందం, గోరంట్ల రాజు, బేతి అశోక్, భైరి శ్యాం సుందర్, చిప్ప వెంకటేశ్వర్లు, తుమ్మ రమేశ్, సామల శ్రీధర్, కేదాస వెంకటేశ్వర్లు, మాచ బత్తుల కుమారస్వామి, తాళ్ల సమ్మయ్య, వంగని సూర్య నారాయణ, నండల చందర్ బాబు, కనుకుంట్ల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.





## డివిజన్ ముఖ్య నాయకులతో సమీక్షాసమావేశం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**మామునూర్ ప్రభాతవార్త నవంబర్20:**
నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు ఆరూరి రమేష్ అన్నారు. ఆదివారం గ్రేటర్‌లోని 45,64 డివిజన్ల పరిదిలోని ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా డివిజన్లలోని పలు కాలనీల్లో చేపట్టవలసిన పనులు, సమస్యల పరిష్కారానిక స్థానిక నాయకులతో చర్చించారు. చేయవలసిన పనులు, నిలిచి పోయున పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అహర్నిషలూ పని చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెల్లాల్సిన భాద్యత కార్యకర్తలపై, నాయకులపై ఉందని అన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో విజయ పథంలో నడిపిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కు వెన్నంటే ఉండాలని, తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలని కెసిఆర్ భగీరథ ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిగడపకు ఆసరా పించన్లు, రైతు బందు, కళ్యాణ లక్ష్మి, షాదీ మభారఖ్, కెసిఆర్ కిట్లు సాగు, తాగు నీరు, విధ్యా వైద్యం ఇలా ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని అన్నారు. పామాజిక మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రచారం చేయాలని, అలాగే ప్రతి పక్షాల విమర్శలు తిప్పకొట్టాలని సూచించారు. డివిజన్‌లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని డివిజల్లో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక కార్పోరేటర్లు. ధర్గా పిసిఎస్ సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, రైతు బందు కో ఆర్డినేటర్ కంకణాల సతీష్ రెడ్డి, కార్మిక నాయకుడు కాళేశ్వరం రాజేందర్, డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పదవిలో చిన్నా.. సేవాగుణంలో మిన్నా..



స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు20 ప్రభాతవార్త : ఒక చిన్నపదవి ఉంటేచాలు హై ఫై మెయింటెన్‌చేస్తూ ప్రజలను బురిడి కొట్టిస్తూ లగ్జరి లైఫ్ అనుభవించే వాళ్లు ఉన్నటువంటి ఈ రోజుల్లో ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి కడుపేదరికంలో జీవించి జీవనోపాధికి సెలూన్‌షాపును నడుపుకుంటు ఇండిపెండెంట్‌గా పోటీచేసి ఒక వార్డు సభ్యునిగా ఎన్నికై తనకున్నంతలో నిరుపేదలకు బియ్యం, ఆర్థికసాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రానికి చెందిన కొలిపాక వేణు.

**-అమ్మ, అన్నల స్ఫూర్తితో రాజకీయాలకు..:**

చదివింది ఇంటర్ అయినప్పటికీ విద్యార్థి దశనుంచే కులవృత్తి చేసుకుంటూ పెళ్లిళ్లకు బ్యాండ్‌మేళం వాయించడానికి కూలికి వెళ్లేవాడు. రాజకీయాలకు రావాలనే తపన తనలో ఎంతగానో ఉండేది. తన తల్లి అహల్య టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళ సంఘాల లీడర్‌గా పనిచేస్తున్న క్రమంలో అన్న వార్డు సభ్యునిగా, ఎంపీటీసీగా పోటీచేసి ఓడిపోయాడు. అప్పటి నుంచి అన్న ఓడిపోయిన వార్డులోనే తాను గెలువాలనే కసితో వేణు అమ్మను, అన్నను స్ఫూర్తిగా తీసుకుని 2014లో రాజకీయాలలో చేరి చురుగ్గా పాల్గొంటూ తన వార్డులోనే సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాడు.

**-ఎమ్మెల్యే రాజయ్యను ఆదర్శంగా తీసుకుని..:**

2019లో జరిగిన సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీచేసి కులసంఘం, వార్డు ప్రజల సహకారంతో ఆరవ వార్డు సభ్యునిగా గెలుపొందాడు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను ఆదర్శంగా తీసుకుని టీఆర్ఎస్‌పార్టీలో చేరాడు. వార్డుసభ్యునిగానే కాకుండా నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన నాటినుంచి నేటివరకు పలుసేవాకార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. తన వార్డులోనే కాకుండా ఇతర వార్డులలో అలాగే నాయిబ్రాహ్మణ సంఘంలో ఎవరు మృతిచెందిన తనకు ఉన్నంతలో ఉడుత సాయంగా మృతుల కుటుంబాలకు 50కేజీల బియ్యంతోపాటు కొంత ఆర్థికసాయం చేస్తూ వేణు మానవత్వాన్ని చాటుతున్నాడు. స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ సహకారంతో తన వార్డులో పలు అభివృద్ధి పనుల ను చేశాడు. వార్డు ప్రజలు సహకరిస్తే ఎమ్మెల్యే రాజయ్య, సర్పంచ్ సురేష్ కుమార్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతానని వేణు తెలిపారు. వేణు సేవాగుణాన్ని వార్డు ప్రజలు, కులసంఘం వారు అభినందిస్తున్నారు.

**- సేవచేయాలనే రాజకీయ ప్రవేశం..: కొలిపాక వేణు**

నేను నిరుపేద కుటుంబం నుంచి వచ్చాను. నిరుపేదల కష్టసుఖాలు నాకు తెలుసు. కావున వారికి సేవచేయాలనే తలంపుతో రాజకీయాలకు వచ్చిఅందరి ఆశీర్వాదంతోనే వార్డుసభ్యునిగా ఎన్నికయ్యాను. వార్డు ప్రజలకు, కులసంఘం వారికి ఈసందర్భంగా రుణపడి ఉంటా.







## ఘనంగా వాసవిమాత శోభాయాత్ర..

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు20 ప్రభాతవార్త : మండలంలోని శివునిపల్లి గ్రామంలోని జయగార్డెన్‌లో నిర్వహిస్తున్న



ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహంతో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర ఉదయం 8గంటలకు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బస్టాండ్ వద్దనుంచి ప్రారంభమై కోలాట నృతానయలతో శివునిపల్లి గ్రామ వరకు ఘనంగా కొనసాగింది. ఈ యాత్రలో మహిళలు కలశాలు పట్టుకుని పసుపురంగు చీరలు ధరించి వాసవిమాత విగ్రహాన్ని ఊరేగించారు. పురుషులు పంచకట్టుతో సంప్రదాయంగా ఊరేగింపులో పాల్గొన్నారు. అదేవిధంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1గంటల తరువాత దాతలు బొల్లం మాణిక్యం, బొల్లంబాబూ ధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ఎంపీటీసీ గన్ను నర్సింహులు, జొన్నల రాజేశ్వర్, పార్శి హనుమంతరావు, నాగబండి వెంకట్రాంనర్సయ్య, పాలకుర్తి సోమశేఖర్, పార్శి కృష్ణరావు, నిర్వాహకులు జిల్లా రాములు, యాద శ్రీనివాస్, గోలి ప్రశాంత్, కూరెల్లి సౌభాగ్యం, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటింటిపై ముదిరాజు మహాసభ జెండా ఎగరాలి

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు20 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని సముద్రాల గ్రామంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఎలబోయిన ఉప్పలయ్య అధ్యక్షతన ముదిరాజ్



మహాసభ ఆవిర్భావ దినోత్సవం అలాగే ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం గోడపత్రిక ఆవిష్కరణ సమావేశం నిర్వహించారు. ఆదివారంజరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులు ముదిరాజ్ మహాసభ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షులు నీల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21న సోమవారం రోజున ప్రతీ గ్రామంలో మత్స్యకార్మికులందరి ఇళ్లపై తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఎగురవేసి ముదిరాజుల ఐక్యతను చాటాలని తెలిపారు. ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ కు మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో నీల సాంబయ్య, కట్ల యాదగిరి, పెదరబోయిన వెంకటేశ్వర్లు. నక్క అంజయ్య, ఎలబోయిన చంద్రయ్య, యాదగిరి, పరుశరాములు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

జఫర్‌గడ్, నవంబరు20 ప్రభాతవార్త : జఫర్‌గడ్ మండలంలోని ఉప్పుగల్ నుంచి కూనూరు వద్ద గల వాగునుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా చేసినా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామసభ తీర్మానం మేరకే పథకాలు అందచేయాలి

జఫర్‌గడ్, నవంబరు20 ప్రభాతవార్త : మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ముఖ్య అతిథిగా పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, వార్డుసభ్యులు, గ్రామంలోని యువకులు, ప్రజలు అధిక ంసఖ్యలో పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానం చేపట్టారు. ఓబులాపూర్ గ్రామానికి సంబంధించిన దళితబంధు గాని డబుల్‌బెడ్‌రూం ఇండ్లుగానీ ఏవైనా ఇతర ప్రభుత్వ పథకాలు గాని లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఓబులాపూర్ గ్రామంలోని గ్రామసభలో తీర్మానం చేసిన లబ్ధిదారులకు లబ్ధి చేకూరాలని గ్రామానికి సంబంధించిన ఇతర లిస్టులు వచ్చినా ఆమోదించకుండా గ్రామసభలో గ్రామ ప్రజల సమక్షంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు మంజూరు చేయుటకు పై అధికారులను కోరేందుకు సర్పంచ్ అధికారమిస్తూ గ్రామసభకు హాజరైన గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. ఈ తీర్మానం ప్రకారం ప్రభుత్వ పథకాలు మంజూరు చేయకపోతే ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, ఎంపీటీసీ మొగులగాని చంద్రయ్య, ఉపసర్పంచ్ కన్నబోయిన కుమారస్వామి, వార్డుసభ్యులు పచ్చిమట్ల యాదగిరి, మొగులగాని రమనీల, గొలుసుల పద్మ, కౌటం కట్టమాలు, చీపురు వెంకటస్వామి, చిన్నపాక కాంతమ్మ, లింగంపల్లి వానమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్ శంకర్‌నాయక్ అందరూ రాజీనామా చేయాలని గ్రామసభకు హాజరైన ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేపట్టారు.



## కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీవర్గీకరణ సాధించుకుంటాం

పాలకుర్తి, నవంబరు20 ప్రభాతవార్త : కేంద్రంలోని ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటామని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయాలని టీఎంపీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గారె వెంకటేశ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఛలో ఢిల్లీ డిసెంబరు 8న జంతర్‌మంతర్ వద్ద మాదిగల మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని అన్నారు. డిసెంబర్ 8న మాదిగల మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాంబయ్య,యాకయ్య రామన్న ఐలయ్య, సైదులు, వెంకటసాయిలు, సందీప్‌రవి, జోసెఫ్, వెంకన్న, సంపత్, శ్రీనివాస్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప కొలువుదీరిన...హరిహరక్షేత్రం

**-అయ్యప్ప భక్తులతో 31ఏళ్లుగా దినదిన ప్రవర్ధమానం**

**-హరిహరక్షేత్రంలో అయ్యప్ప, శివుడి, సాయి, కన్యకాపరమేశ్వరి ఆలయాలు**

**-నిత్యం భక్తజనంతో కిక్కిరిసి పోతున్న హరిహర క్షేత్రం**

**-కార్తీక మాసంలో శివుడికి ప్రత్యేక పూజలు..దీపోత్సవ వేడుకలు**

**-14 సంవత్సరాలుగా అయ్యప్పమాలధారులకు అన్నదాన కార్యక్రమం**

**-అయ్యప్పస్వామి ఆశీస్సులతోనే ఆలయ నిర్మాణం: ఆలయ ఛైర్మన్ భాస్కర్‌రావు**



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

శివపార్వతుల తనయుడు అయ్యప్పస్వామిని నమ్మికొలిచిన వారింట అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు పరిఢవిల్లుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం..ఎంతో మహిమాన్వితుడైన మణికంఠుడిని ఆరాధిస్తూ నియమనిష్టలతో మాలధారణ చేసిన వారికి అయ్యప్పస్వామి ఆశీర్వాదాలు అండగా ఉంటాయని అయ్యప్పల విశ్వాసం..అటువంటి అయ్యప్పస్వామి ఆలయాన్ని ఇల్లెందు జేకే కాలనీలో 1991లో ఆలయ ఛైర్మన్ కొప్పురావూరి భాస్కర్‌రావు నిర్మాణం చేశారు. అయ్యప్ప స్వామి దేవాలయంతో ప్రారంభమైన హరిహరక్షేత్రం నేడు శివాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయం, సాయినాథుని ఆలయం, ఆంజనేయ, గణపతి ఆలయాలతో హరిహర క్షేత్రం ఆధ్యాత్మిక నిలయంగా మారిందనే చెప్పొచ్చు.. ప్రతియేటా అయ్యప్పమాలధారులతో ఆలయం అయ్యప్ప నామస్మరణలతో మార్మోగిపోతుందనే చెప్పొచ్చు. అంతే కాదు ప్రతి యేటా అయ్యప్ప మాలధారుల సంఖ్యసైతం పెరుగుతుందని ఆలయ ఛైర్మన్ భాస్కర్‌రావు, గురుస్వాములు పేర్కొంటున్నారు. ఈ యేడాది ఇప్పటి వరకు హరిహర క్షేత్రం అయ్యప్ప సన్నిధిలో సుమారు 1500వరకు అయ్యప్పమాలలు వేసుకున్నారని ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు. సుమారు 2000 వరకు అయ్యప్ప మాలధారుల సంఖ్య ఉండొచ్చని ఆలయ ఛైర్మన్ భాస్కర్‌రావు తెలిపారు. ఇల్లెందు పట్టణంతో పాటు ఇల్లెందు మండలం, సింగరేణి మండలం ఇతర ప్రాంతాల నుంచి సైతం అయ్యప్ప మాలధారణకై హరిహర క్షేత్రానికి వచ్చి భక్తులు మాలలు వేసుకుని 41రోజుల పాటు దీక్ష చేపడుతారని ఆలయ అర్చకులు పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం అధికంగా కన్యస్వాములు అయ్యప్పదీక్షను చేపట్టారని తెలిపారు. ఉదయం 4గంటల నుంచే ఆలయానికి అయ్యప్ప భక్తులు పోటెత్తుతారని స్వామి వారిని స్మరించుకుంటూ పూజలను నిర్వహిస్తుంటారు. నమ్మికొలిచిన వారింట అయ్యప్పస్వామి ఆశీస్సులు మెండుగా ఉంటాయని 30 సంవత్సరాల నుంచి అయ్యప్పమాల దీక్ష చేపడుతున్న గురుస్వాములు అన్నారు.

**-14 ఏళ్లుగా అయ్యప్పలకు అన్నదానం**

అయ్యప్ప దీక్ష చేపట్టిన అయ్యప్పలకు గడిచిన 14సంవత్సరాలుగా ఆలయ ఛైర్మన్ కొప్పురావూరి భాస్కర్‌రావు, పలువురి గరుస్వాముల సహకారంతో 41రోజుల పాటు నిత్యాన్నదాన



కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. దాతల సహాయంతో తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ సుమారు రోజుకు 500 మంది అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఎవరైనా అన్నదానానికి విరాళాలను ప్రకటిస్తే వారి పేర్లను అన్నదాన సమయంలో గుర్తుచేస్తూ వారికి అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రత్యేక పూజలను చేయిస్తున్నారు. ఆదివారం నుంచి హరిహర క్షేత్రం అయ్యప్పస్వామి దేవాలంయలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిశంబర్ 31వరకు ఈ అన్నదాన కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుందని ఆలయ ఛైర్మన్ కొప్పరావూరి భాస్కర్‌రావు పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములయ్యేవారు ఆలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

**-దేవుళ్లందరూ ఒకే చోట దర్శణం**

హరిహర క్షేత్రంలో అయ్యప్పస్వామి దేవాలయంతో పాటు శివాలయం, సాయినాదుని ఆలయం, గణేశుడు, ఆంజనేయ, వినాయక, వెంకటేశ్వరుని తదితర ఆలయాలన్ని హరిహరక్షేత్రంలో ఉండటంతో భక్తులందరూ ఒకే సారి అందరినీ దర్శించుకుంటూ తన్మయత్వం పొందుతున్నారు. ఒక కార్తీక మాసంలో అయ్యప్ప దీక్షలతో పాటు శివాలయంలో నిత్యపూజా, అభిషేక, అర్చన పూజలను నిర్వహిస్తుంటారు. ఇక కార్తీక పౌర్ణమి రోజున దీపోత్సవ వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

**-అయ్యప్పస్వామి ఆశీస్సులతోనే ఆలయ నిర్మాణం: కొప్పురావూరి భాస్కర్‌రావు, ఆలయ ఛైర్మన్**

ఇల్లెందులో అయ్యప్ప భక్తులకు అయ్యప్ప దేవాలయం నిర్మించాలనే సత్సంకల్పంతో ఆలయ నిర్మాణానికి ముందడుగు వేశాం. ఆలయ నిర్మాణంలో అయ్యప్పస్వామి ఆశీస్సులు భక్తుల సహాయ సహకారంతో ఇల్లెందు పట్టణానికే వన్నె తెచ్చే విధంగా హరిహర క్షేత్రంను నిర్మించడం సాధ్యమైంది. పదలు సంఖ్యలో ప్రారంభమైన భక్తుల పరంపర నేడు వేలాది భక్తులతో, అయ్యప్ప దీక్షదారులతో ఇల్లెందు ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హరిహర క్షేత్రం ఆలయ ఛైర్మన్‌గా ఉండటం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులతో దాతల సహకారంతో గడిచిన 14 సంవత్సరాలుగా అయ్యప్పలకు 41రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి అయ్యాస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నా. ఈ ఆలయం మున్ముందు మరింత పురోభివృద్ధి చెందాలని అందుకు అయ్యప్ప ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నాను.

# ఇల్లెందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ ఆపరేషన్స్

ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా చంద్రశేఖర్ ఆదివారం పర్యటించారు. ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించి ఆవరణలో నిర్మించిన సైట్ ఆఫీస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సైట్ కార్యాలయాన్ని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని, పని స్థలం నుంచి సైట్ కార్యాలయం అత్యత సమీపంలో ఉండటం వలన ఉద్యోగులందరికీ అన్ని విధాలుగా సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ మొక్కలు నాటారు. అనంతరం ఉపరితలగని వద్ద ఉన్న వ్యూ పాయింట్‌ని సందర్శించి గని లోని పని ప్రదేశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజువారి బొగ్గు



ఉత్పత్తి, లక్ష్యాలను అధిగమించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాసు, కేవోసీ ప్రాజెక్టు అధికారి ఎన్‌విఆర్ ప్రహ్లాద్, ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్‌రావు, ఎస్ఈ సివిల్ డాక్టర్ ఆదినారాయణ, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్, పిట్ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# రామయ్య సేవలో టిఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్ర

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని టిఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేంద్ర కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం,ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేంద్ర మాట్లాడుతూ.. భద్రాద్రి రాముడి దర్శనం పరమ పవిత్రమని, ఇక్కడి ప్రజలు ఎంతో పుణ్యం చేసుకున్నారని, ఆలయంలో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగస్తులు ఎంతో ధన్యులని ఆయన కొనియాడారు. ఆలయ ఈవోను కలిసి రామాలయ వివిధ సమస్యల గురించి ప్రస్తావించారు. భూములు అన్యాక్రాంతం అవ్వటం పట్ల త్వరలో ఆలయ కమిటీ వారు హైదరాబాద్‌కి వచ్చినట్లయితే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా, ఈ కార్యక్రమంలో భద్రాచలం అధ్యక్షులు అమరనేని రామారావు, డెక్కా నరసింహారావులతో పాటు టీఎన్జీవోస్ రాష్ట్ర, జిల్లా యూనిట్ కార్యవర్గ సభ్యులు, ఆలయ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు ఆలయ సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖ యూనిట్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**-అధిక సంఖ్యలో నిత్యకళ్యాణంలో పాల్గొన్న దంపతులు**

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం, ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. దీంతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాంగణమంతా రామనాయంతో మారుమ్రోగింది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు.



ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

భూపాలపల్లి నియోజక వర్గంలోని నిరుద్యోగులకు జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో గత 20 రోజుల నుండి ఎస్ఐ, కానిస్టేబుల్ క్వాలిఫై అభ్యర్థులకు ఉచిత ఫిజికల్ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుండగా ఆదివారం ఫిజికల్ క్వాలిఫైయింగ్ మహిళలకు పరుగుపందెం నిర్వహించగా ఎస్పీ ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వటం అభినందనీయమని, కోచింగ్ సమయంలో



నేర్చుకున్న అంశాలను అవకాశంను బట్టి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి గౌరవ గౌస్ ఆలాం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, డీఎస్పీ ఏ రాములు, సీఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో పూజలు చేసిన అబ్జర్వర్

మహాదేవ్‌పూర్, నవంబర్ 20, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎలక్ట్రోల్ అబ్జర్వర్ భారతి దంపతులు ఆదివారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని అర్చకులు భారతి దంపతులను స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రంధాలయ పుస్తకాలు చెదలకు మేతగా మారుతున్నాయి

కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలోని గ్రంధాలయంలో పుస్తకాలు చెదలకు మేతగా మారాయని ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. ఆదివారం గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకోని గ్రంధాలయంకు ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో మూసి ఉండటంతో ఉన్నతాధికారులకు పిర్యాదు చేయగా గ్రంధాలయంను తెరవగా పరిశీలన చేశారు. ఈ క్రమంలో ఎంతో అమూల్యమైన పుస్తకాలు చెదలు పట్టి చినిగిపోయి కనవడ్డాయి. విద్యావంతులకు మెదడుకు మేతగా మారాల్సిన పుస్తకాలు పురుగులకు మేతగా మారాయని ఆవేదన వ్యక్తం



చేశారు. మండల కేంద్రంలో అందరికి అందుబాటులో ఉండే విధంగా గ్రంధాలయంను మరో చోటికి మార్చాలని అధికారులను కోరారు. పుస్తకాలు చెదలు పట్టేందుకు కారణమైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కదారి విక్రమ్, కుమ్మరి అశోక్, నరేష్, సుధాకర్, సంతోష్, రాజబాబు పాల్గొన్నారు.

## గుంతల పూడ్చివేత చేపట్టిన పోలీసులు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త



భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లోని గుంతలను ప్రజల ఇబ్బందులను గుర్తించిన పోలీసులు ఆదివారం పూడ్చివేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వద్ద మిషన్ భగీరథ పైపు లైను కారణంగా నీరు ప్రవహించి గుంటలు ఏర్పడగా పాదాచారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గుర్తించిన పోలీసులు బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో ఆదివారం గుంతలను పూడ్చి చదును చేయించారు. కానిస్టేబుల్ రమేష్, మహేష్, మదుసూదన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆదివాసీ నాయక్‌పోడ్ సబ్ డివిజన్ కమిటీ ఎన్నిక

కాటారం, నవంబర్ 20, ప్రభాతవార్త



ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు గొట్టం భూమయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం ఆధ్వర్యంలో ఆదివారం సబ్ డివిజన్ కమిటీని ఆదివారం కాటారం మండల కేంద్రంలో సువిద్య ప్రవేట్ పాఠశాలలో ఎన్నుకున్నారు. సబ్ డివిజన్ కమిటి అధ్యక్షుడుగా గాదె రవీందర్, ప్రధాన కార్యదర్శిగా గాబోద రాజు, ఉపాధ్యక్షుడు గుంటి నాగరాజు, కోడి భాస్కర్, వర్కింగ్ ప్రసిడెంట్ కోట అశోక్, కోశాధికారిగా ఎర్నేని దేవరాజు, ప్రచార కార్యదర్శిగా బైరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా గాదె లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా కాలినేని సాగర్, గాదె రమేష్ ఎన్నికయ్యారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావటం ఖాయం

చిట్యాల, నవంబర్ 20, ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి రావటం ఖాయమని భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మండల అధ్యక్షుడు తిరుపతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విపరీతంగా ధరలను పెంచి సామన్యుల నడ్డీ విరుస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రవేట్ వ్యక్తులకు అంటగడుతూ దోపిడి పాలన సాగిస్తూ తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు సైతం విడుదల చేయలేని స్థితిలో ఈ తెలంగాణ ప్రభుత్వం ఉందని, గ్రామాల అభివృద్ధిని విస్మరించటం సరికాదన్నారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దెబ్బట రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, చింతకుంటరామయ్యపల్లి సర్పంచ్ ముకిరాల మదువంశీకృష్ణ, గజ్జిరవి, ఎంపిటీసీ దబ్బెట అనిల్, మాజీ జడ్పీటీసీ ఓరం సమ్మయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు మూల శంకర్ గౌడ్, లక్ష్మి, గడ్డం కోంరయ్య, శ్రీనివాస్ నాయక్, బుర్ర కోమురయ్య, చిలుకల రాజకోంరయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, భద్రయ్య, రవి, రాజు, లక్ష్మణ్, రాంబు, రాజమౌళి పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, నవంబర్ 20, ప్రభాతవార్త

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1ఏ గని మేనేజర్‌కు ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటి జనరల్ సెక్రటరి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడి ప్రభుత్వం దేశంలోని బొగ్గు బ్లాకులను సంతలో సరుకులుగా అమ్ముతూ ప్రధానమంత్రి మాత్రం సింగరేణి సంస్థ ప్రవేటీకరణ చేయటం లేదని ప్రకటించటం సరికాదన్నారు. టీబీజీకేఎస్ యాజమాన్యంకు లొంగి కార్మికుల హక్కులను తాకట్టు పెడుతుందని, సింగరేణిలో ప్రవేటీకరణ వేగవంతం అవుతున్నప్పటికి పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శి జి శ్రీనివాస్, బ్రాంచి నాయకులు రాజ్‌మహ్మద్, మురళి, నరేష్, పిట్ కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, నాయకులు కోంరయ్య, ఎండి హైమద్, బాలు, శ్రీనివాస్, వసంత్, రాజయ్య, సాంబశివరావు, సందీప్, లక్ష్మీనరసయ్య, సమ్మయ్య, నరేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణీ

చిట్యాల, నవంబర్ 20, ప్రభాతవార్త



మండలంలోని నైన్‌పాక గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్‌లను జడ్పీటీసీ గొర్రె సాగర్ అందజేశారు. ఆదివారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు పదిమంది లబ్దిదారులకు రూ. 2.6 లక్షల సీఎంఆర్ఎఫ్, ఇద్దరికి కళ్యాణలక్ష్మి చెక్‌లను అందజేశారు. సర్పంచ్ తొట్ల లక్ష్మి ఐలయ్య, ఎంపిటీసీ కట్టేకోళ్ల రమేష్, పీఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, వరికోలుపల్లి సర్పంచ్ సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, నాయకులు రాజ్‌మహ్మద్, ఫక్రుద్దీన్, గట్టయ్య, రమేష్, శ్రీనివాస్, రఘు, తిరుపతి, నాగరాజు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కళాకారులు పాటలకే పరిమితం కావద్దు

### - ప్రజా హక్కుల సాధన కోసం ఉద్యమించాలి
### - అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ముగింపు సభలో తిరుమల రావు

*మహబూబాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం శ్రామికుల హక్కుల కోసం అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ఉద్యమాల బాట పట్టాలని పాటలకే పరిమితం కాకుండా హక్కుల సాధన కోసం శ్రమించాలని ప్రొ॥ జయధీర్ తిరుమల రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలోఅరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కళల ద్వారానే ప్రజలను చైతన్యపరచాలని, సాంస్కృతిక కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కులానికి పునాదులను పెకిలి వేయాలని ప్రనజలను దోచుకొని దోపిడి చేస్తున్న పాలకులపై తిరగబడాలన్నారు. సాంస్కృతిక విప్లవంతో మనమందరము భాగస్వాములు కావాలని సాంస్కృతిక చరిత్ర నిర్మాణం చేయడం కోసం కంకణ బద్ధులై ముందుకు పోవాలని కోరారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురాగా సంవత్సరం కాలంలో ఉద్యమాలు చేపట్టగా విరమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు చింత రమేష్, రాజశేఖర్, దాసన్న, ఉదయ్ గిరి, సైదులు, చిరంజీవి, రాజన్న, మల్లయ్య, బానోత్ కిషన్, శ్రీకాంత్, అబ్దుల్, పివోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, బండారు ఐలయ్య, పెనుక వెంకన్న, సక్రు, హలావత్ లింగ్యానాయక్, ఎస్‌కె. బాబు, ఆలకుంట్ల సాయిలు, పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మానకొండూర్ ఎమ్మెల్యే సాంస్కృతిక చైర్మన్ రసమయి బాలకిషన్‌పై దాడి చెయ్యడం సిగ్గు చేటు

### - సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య

*తొర్రూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనలో స్వరాష్ట్రం కోసం పోరాటం చేసి మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది పాటను అసెంబ్లీలో వినిపించిన



గాయకుడు, ప్రజా నాయకుడు మానకొండూర్ ఎమ్మెల్యే సాంస్కృతిక చైర్మన్ రసమయి బాలకిషన్‌పై దాడిచేయడం సిగ్గు చేటు అని సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఒక కళాకారుడు దళితుడు ఉన్నత స్థాయిలో ఉండడం చూసి ఓర్వలేని దద్దమ్మలే ఈ అరాచకానికి ఒడిగట్టిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని కోరారు. అనంతరం రసమయి బాలకిషన్‌పై జరిగిన దాడిని అమానుషంగా భివిస్తూ వారికి మా పూర్తి మద్దతు తెలియచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, ఐలేష్, సత్యనారాయణ, యుగేందర్, కుమార స్వామి, రవీందర్, యాదయ్య, జిల్లా కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుకూలీ సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

*మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కందాల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీలలో నల్గొండ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై మహాసభలను నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుండి అత్యధికంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. మౌలానా, బద్య, లింగయ్య, రమేష్, వీరన్న, అశోక్, శంకర్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో సమర్ధవంతమైన అభ్యర్ధిని ఎంపిక చేయాలి

### - పిసిసి అధ్యక్షులను కోరిన నాయకులు

*పెదవంగర, నవంబర్ 20, ప్రభాతవార్త:*

పాలకుర్తి నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజలలో బలంగా ఉందని ఇలాంటి సమయంలో నియోజక వర్గంలో సమర్ధవంతమైన అభ్యర్థిని నియమించాలని ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లోని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎదురించే నాయకుడిని ఎంపిక చేస్తే గెలుపు సాధ్యమవుతుందని కోరడం జరిగిందని తెలిపారు. కలిసిన వారిలో వివిధ మండలాల అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి, ముద్దసాని సురేష్, మచ్చర్ల ప్రభాకర్, సురేష్ నాయక్, పెద్ద కృష్ణమూర్తి, గిరిగాని కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### - సొసైటీ బ్యాంకు చైర్మన్ సంపెట రాములు

*నర్సింహులపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:*

రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని సహకార సంఘం సొసైటీ బ్యాంకు చైర్మన్ సంపెట



రాములు గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులపేట, పెద్ద నాగారం గ్రామాలలో సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు పంట పెట్టుబడి సహాయం, పండించిన పంటకు మద్దతు ధర, రైతు అకాలంగా మరణిస్తే ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. పంట భీమా, ఉచితవిద్యుత్ రైతులకు అన్ని వసతులు కల్పించి రైతు పక్షపాతి కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రైతు పంటను మధ్యదళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, కాంటాలైన వారం రోజులలో వారి ఖాతాల్లో నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ బొబ్బ సంజీవ రెడ్డి, నాయకులు వేముల విజయ్, గౌని భిక్షం, రవీందర్ రెడ్డి, గోపా నాయక్, ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, రామిరెడ్డి, జగదీష్, వంశీ నాయక్, ఆర్ఐ సైదులు, సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం కాలనీ నూతన కమిటీ ఎన్నిక

*మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ శివారులో ఉన్న 40 ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం కాలనీలో 5వ వార్డు కౌన్సిలర్ గౌరవాధ్యక్షులు పానుగోతు సుజాత వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సయ్యద్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీరాములు రాములు, కోశాధికారి గంధశిరి యాదగిరి, సహాయ కార్యదర్శులు బోడ నాగేందర్, వెంకన్న, రెడ్యాలను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా లతీఫ్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపుడి నవీన్‌రావు సహాయ సహ కారంతో కాలనీ వాసుల అండదండలతో నా వంతు కృషి చేస్తానన్నారు.



## ఘనంగా ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన

*గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:*

మండల ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో మండల పరిధిలోని ఆర్యవైశ్యులు ప్రతి యేటా లాగానే కార్తికమాసాన్ని పురష్కరించుకొని ఆదివారం మర్రిగూడెం సమీపంలోని శ్రీభూదేవి శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో ఆర్యవైశ్య కుటుంబాలు చిన్నపెద్దా ఆత్మీయంగా కలుసుకొని సహపంక్తి భోజనాలు చేసి వనసమారాధన ఆత్మీయంగా ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘం సభ్యులు ఉసిరిచెట్టుకు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి ఆలయ కళ్యాణ మండపంలో 16జంటలు పీటల మీదకూర్చొని శ్రీసత్యనారాయణ స్వామికి భక్తిశ్రద్దలతో వ్రతం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ మాట్లాడుతు వ్యాపారం, తదితర సమస్యలతో ఉరుకులు పరుగుల జీవితంలో యేడాదికి ఒక్కరోజు అన్నికుటుంబాలు కలిసి ఇష్టసహపంక్తి భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో గత26 సంవత్సరాలుగా ప్రతియేటా కార్తిక మాసంలో సంఘం ఆద్వర్యంలో కార్తికవన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా స్వామివారి ఆలయ ఆవరణంలో అందరం ఆత్మీయంగా కలుసుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం, శ్రీసత్యనారాయణ స్వామికి వ్రతం నిర్వహించి ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని పెర్కొన్నారు. అన్నికుటుంబాలు ఆత్మీయంగా పలకరించుకొని మంచిచెడులు బాధలు, సంతోషాలను పంచుకొని సంబురాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దలకు శాలువాలతో ఆత్మీయంగా సన్మానం బహుకరణాలు ఇచ్చి గౌరవించి అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, రాంబాబు, ప్రధాన కార్యదర్శి కనకశేఖరం, శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్త, పుల్లఖండం వేణుమాధవ్ దంపతులు, అత్తులూరి భాస్కర్ దంపతులు, అత్తులూరి సత్యనారాయణ రమాదేవి, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, సుధర్శన్‌రావు దంపతులు, సతీష్ దంపతులు, విద్యాసాగర్ దంపతులు, కొదుమూరి రాకేష్ దంపతులు, మిట్టపల్లికామేష్ దంపతులు, పబ్బిశెట్టి రంగారావు దంపతులు, అత్తులూరి భాస్కర్ దంపతులు, పిల్లలు, పెద్దలు, తదితరులున్నారు.



# బహుజనుల యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నెల్లికుదురు, నవంబర్ 20, ప్రభాతవార్త:

బహుజనుల హక్కుల కోసం పోరాడిన బహుసజన రాజ్య స్థాపకుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఎంపీపి ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, గోపా సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక అమూల్య గార్డెన్లో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు గడ్డం యాలాద్రి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన మాట్లాడుతూ విగ్రహ దాతగా ముందుకొచ్చిన నందారపు రామచంద్రయ్య, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బత్తిని అనిల్ గౌడ్ సొంత ఖర్చులతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటుచేసి అధికారంలోకి వచ్చాక గౌడ కులస్తులకు 50 ఏళ్ల గాయాలపాలైన వారికి, మరణించిన వారికి ఇన్సూరెన్స్ను ప్రతిపాదించారన్నారు. గత పాలకులు ఏ కులాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని కేసీఆర్ ప్రభుత్వం నేడు కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలను అభివృద్ధి పరిచే దిశగా పయనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, ఎంపీటీసి వెన్నాకుల వాణి శ్రీనివాస్, వైస్ ఎంపీపి జెల్లా వెంకటేష్, సినీనటుడు రిటైర్డు డిప్యూటీ సెక్రటరీ పల్లె ఉపేందర్ గౌడ్, పెరుమాండ్ల గుట్టయ్య, సిఐటి మండల కార్యదర్శి పెరుమాండ్ల బాబుగౌడ్, చంద్రమౌళి గౌడ్, నాయకులు కృష్ణయ్య, ఉపేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గౌడ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గాలికి వదిలేసిన కేసీఆర్ ప్రభుత్వం

### - డోర్నకల్ కాంగ్రెస్ నియోజక వర్గ బాధ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్

నర్సింహులపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:

రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాపాలనను గాలికి వదిలేసి రాజకీయాలు చేస్తుందని డోర్నకల్ నియోజక వర్గ బాధ్యులు జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత దేవాలయాన్ని సందర్శించి వారికి ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పట్టణంలోని సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జినకల రమేష్, దాసోజు రాజశేఖర్, చిర్రా సతీష్ గౌడ్, పొన్నం సతీష్, కందుల రామకృష్ణ, శ్రీనివాస్, ఏకె ఖాన్, మల్లయ్య, మధు, అనిల్, బాబు, యాకయ్య, పాల్గొన్నారు.



## 2వ విడత దళిత బంధులు వెంటనే అమలు చేయాలి

మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత దళిత బంధును వెంటనే అమలు చేయాలని కెవిపిఎస్ అధ్యక్షులు యనమల కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2వ విడత దళిత బంధు పథకంలో నియోజక వర్గానికి 1500 మంది దళితులకు ఇస్తామని తెలిపిన ప్రభుత్వం ఇప్పుడు ఆ ఊసే లేదని మండిపడ్డారు. ఈ నెల 27, 28 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే కెవిపిఎస్ సామాజిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు లచ్చయ్య, విజయ్, రవి, నవీన్, వెంకటేష్, అశోక్, రంజిత్, అరుణ, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్‌చైర్మన్

జఫర్‌గడ్, నవంబరు20 ప్రభాతవార్త :

మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన గాదె ఎల్లయ్య పెద్దకుమారుడు కుమార్ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్ని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మాజీ మార్కెట్ చైర్మన్ అన్నాం బ్రహ్మరెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలోమాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ మారేపల్లి ప్రభాకర్, సర్పంచ్ పద్మ అశోక్, యాకయ్య, సోమయ్య, అజయ్, రాజు, విగ్నేశ్వర్, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.



## జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి సహాయం

లింగాలఘణపురం, నవంబరు20 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలంలో లింగాల కొమురయ్య అకాల మృతికిగాను జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి గుర్తై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ ఆదేశాల మేరకు ఎడ్లరాజు మృతుడి కుటుంబాన్ని కలిసి వారికి 50కేజీల బియనయం అందచేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి,జీడికల్ దేవస్థాన డైరెక్టర్ కారంపురి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బంద్రు సత్తయ్య, వార్డుసభ్యులు ఏదునూరి సంధ్యా శ్రీశైలం, లింగాల వెంకటేశం, బెజ్జం అశోక్, ఎడ్ల జంపి, పులకరం యాకయ్య, బోయిని జంపయ్య, ఎదునూరి సంపత్, యాదగిరి, గడ్డం సాయిలు, రేగోటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## జిల్లా యూత్ కమిటీ ఎన్నిక

నెల్లికుదురు, నవంబర్ 20, ప్రభాతవార్త:



కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఎండగడుతూ నిరంతరం పనిచేస్తున్న రాము నాయక్‌ను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులుగా ఎంపిక చేశారు. అందుకు ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు సుజాత మంగీలాల్ సహకారంతో తనకు ఈ అవకాశం కన్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మత్స్యకార్మిక ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

పెదవంగర, నవంబర్ 20, ప్రభాతవార్త:



నేడు జరిగే ప్రపంచ మత్స్యకార్మిక ఆవిర్భావ దినోత్సవాన్ని ముదిరాజులు ఘనంగా జరుపుకోవాలని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షులు కనుకుంట్ల నరేష్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. నేడు ప్రతి గ్రామంలో ముదిరాజుల జెండాను ఆవిష్క రించాలని, తమ సమస్యల సాధన కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.

## కవితపై బీజేపీ నేతలు దూషణలు చేయడం తగదు

పాలకుర్తి, నవంబరు20 ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఎమ్మెల్సీ కవితపై బీజేపీ నేతలు వ్యక్తిగత దూషణలు చేయడం హేయమైన చర్య అని కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, టీఆర్ఎస్‌వి నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంపీ అరవింద్ పాల్గొనలేదని, విదేశాలలో ఉన్నాడని, ఎమ్మెల్సీ కవిత సీమాంధ్రులకు కనువిప్పు కలిగేలా బతుకమ్మ సంస్కృతిని నలుదిశలా చాటిచెప్పిందని, తెలంగాణ ఉద్యమంలో మహిలను చైతన్యపరిచి అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించిందని అలాంటి ఉద్యమ నాయకురాలిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో నాయకులు జోగు కుమార్, కోడం సాయిరాం, జోగు కృష్ణ, వంగాల అశోక్, సునీల్, భాస్కర్, కుమారస్వామి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేందర్ దంపతులకు పట్టు వస్త్రాలు బహూకరణ

### -గండె కల్పన నవీన్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ జిల్లా తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతుల 25వ వివాహ వార్షికత్సోవం సందర్భంగా 28వ డివిజన్ కార్పోరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులకు నూతన పట్టు వస్త్రాలను బహూకరించి వారికి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పోరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్‌చేసి టీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చక్రుతండా వాసి చర్లపల్లి జైలుకు...

### బెల్లం వ్యాపారిపై పిడి యాక్టు

*గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త*

గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక అక్రమ వ్యాపారం చేస్తూ పలు మార్లు పట్టుపడ్డా తన ప్రవర్తన మార్చుకోకుండా అదే పద్ధతిని కొనసాగిస్తున్న వ్యక్తిపై పిడియాక్టు ప్రయోగించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెర్లపల్లి సెంట్రల్‌జైలుకు తరలించారు. ఈ సంఘటన గూడూరు మండలంలో నెలకొంది. మండలంలోని దామరవంచ పూర్వ పంచాయతి శివారు చకృతండాకు చెందిన లాకావత్ శ్రీను అనే వ్యక్తి నల్లబెల్లం, పటిక అక్రమ విక్రయాలతో పాటు నాటుసారాయి తయారి, రవాణాకు కూడా పాల్పడేవాడని గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. పలు మార్లు పట్టు పడగా కేసులు కూడా పెట్టడం జరిగిందన్నారు. అయినా అతడు తన పద్ధతి మార్చుకోకుండా ఇదే వ్యాపకాన్ని కొనసాగిస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ పిడియాక్టు ప్రయోగించారని, ఆయన ఆదేశాల మేరకు చట్ట ప్రకారం శ్రీనును చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించడం జరిగిందని ఎక్సైజ్ సిఐ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ, హెచ్‌సి బుచ్చయ్య, కానిస్టేబుళ్లు సుధాకర్, నరేష్, యుగంధర్ పాల్గొన్నారు.






## కేసముద్రంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

*కేసముద్రం, నవంబర్ 20, ప్రభాతవార్త*

పవిత్ర కార్తీకమాసం సందర్భంగా వాసవి మిత్రమండలి వారి సౌజన్యంతో సాయిదుర్గ కుటీరం వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. మండల కేంద్రంలోని అటవీశాఖ పరిశోధన కేంద్రం పరిధిలోని ఉసిరి వనంలో వనసమారాధన నిర్వహించి వ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో 240 జంటలు పాల్గొన్నాయి. సామూహిక వ్రతాన్ని నిర్వహించడం కొరకు గూడూరు, మహబూబాబాద్, నర్సంపేట, ఇనుగుర్తి ప్రాంతాల నుండి వ్రత పీఠాలు తెప్పించి ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్తీక వనసమారాధన కార్యక్రమానికి హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, ఇల్లందు, మునుగోడు, మహబూబాబాద్ ప్రాంతాల నుండి సుమారు 1500 మంది తరలివచ్చారు. వచ్చిన వారందరికీ అన్నవరం సత ్యనారాయణస్వామివారి దేవస్థానం నుండి తెప్పించిన సా ్వమివారి ప్రతిమ, వస్త్రం, ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శేఖర్, చంద్రన్,వేణు, సంతోష్, రవి, ప్రభుకిరణ్ పాల్గొన్నారు.



## సెక్యూరిటీగార్డుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాము

*కేసముద్రం, నవంబర్ 20, ప్రభాతవార్త*

సెక్యూరిటీ గార్డుల ఔట్‌సోర్సింగ్ సిబ్బంది రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం వ్యవసాయమార్కెట్‌లో సెక్యూరిటీగార్డుగా పని చేస్తున్న ఇంటికన్నె గ్రామానికి చెందిన పెదగాని రాము నియామకమయ్యారు. ఈ సందర్భగా రామును మార్కెట్‌కమిటీ చైర్మన్ మర్రి నారాయణరావు ఆదివారం ఘనంగా సన్మానించారు. కాగా తనను రాష్ట్ర కమిటి కార్యదర్శిగా ఎన్నుకునేందుకు సహకరించిన వారందరికీ రాము కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో భాధ పడుతున్న విలేకరికి సాయం

*కేసముద్రం, నవంబర్ 20, ప్రభాతవార్త*

అనారోగ్యంతో భాధ పడుతున్న మండలకేంద్రానికి చెందిన విలేకరి గాజుల రవికి గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆర్థికసాయమందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. విలేకరి గాజుల రవి శ్వాసక్రియ తగ్గుదల రేటుతో గుండె జఠరికలు పలుచబడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకున్న విశయాన్ని తెలుసుకున్న సమ్మయ్యగౌడ్ ఆదివారం ఆయనను కలిసి పరామర్శించారు. రవితో మాట్లాడి ఆయనకు భరోసానిచ్చారు. సిఎం సహాయనిధి నుండి ఆర్థికసాయమందేలా కూడా కృషి చేస్తానని తెలిపారు, రవి కుమార్తె పదవ తరగతి చదువుతుండగా ఆమె ఇంకా పై చదువుల కోసం అవసరమైన సాయమందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోడెం రవీందర్‌గౌడ్, కూటికంటి మధుగౌడ్, మోడెం రాజు, సుందర్ వెంకన్న, గడ్డం రాజశేఖర్, దొమ్మటి మల్లేష్ పాల్గొన్నారు.



## సర్ధార్ సర్వాయిపాపన్న సేవాసమితి నూతన కమిటి ఎన్నిక

**-అధ్యక్ష కార్యదర్శులుగా కత్తి రామకృష్ణ తోడేటిశ్రీనివాస్**

*గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:*

సర్ధార్ సర్వాయి పాపన్న సేవాసమితి మండల నూతన కమిటి అధ్యక్ష కార్యదర్శులుగా మండల కేంద్రానికి చెందిన కత్తి రామకృష్ణగౌడ్, తోడేటి శ్రీనివాస్‌గౌడ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని గౌడసంఘం తెలిపింది. ఆరాధ్యదైవమైన శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో సమావేశమై అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులుగా గాజుల గణేష్‌గౌడ్, మెరుగు రమేష్‌గౌడ్, తోడేటి నాగరాజు గౌడ్, రెడ్డిమల్ల ఉమేష్‌గౌడ్, కోశాధికారులుగా కత్తి కోటేష్‌గౌడ్, నల్లమాస సాయిగౌడ్, కత్తినాగరాజుగౌడ్, గౌరవ అధ్యక్షులుగా తోడేటి సత్యనారాయణగౌడ్, కత్తిశ్రీరాములు గౌడ్, నల్లమాస వెంకన్నగౌడ్, కొండ నాగేశ్వరావుగౌడ్, కత్తిరాజేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శులుగా బూర్లరాముగౌడ్, మండశ్రీనుగౌడ్, దొంతుకృష్ణగౌడ్, కత్తిదుర్గారావు గౌడ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జీలుగా తోడేటిరాముగౌడ్, బత్తిని సుమన్‌గౌడ్, వీరితో పాటు 25మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ట నిర్మాణం కోసం కృషి చేయడమే కాకుండా కమిటి అభివృద్ధికి తోడ్పడుతామని ఈసందర్బంగా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, శ్రీనివాస్ అన్నారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులతో పాటు కత్తి నాగరాజు, తాళ్ళపల్లి శ్రీకాంత్, ఉయ్యాల కృష్ణ, నల్లమాస ఉప్పలయ్య, బొడ్డువెంకన్న, బూర్లమహేష్, కొండప్రకాష్, నల్లమాస జనార్ధన్, కత్తిశివ, మండరంజిత్, తదితరులున్నారు.




## బిజెపి అధికారమే లక్ష్యంగా మరింత బలోపేతానికి కృషి చేయాలి

*గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:*

గ్రామాల స్థాయిలో ప్రజలు మద్యన తిరుగుతు ఎదుర్కోంటున్న సమస్యలను తెలుసుకొంటు పరిష్కారంగా కృషిసల్పుతు బూతుస్థాయి నుండియే భారతీయ జనతాపార్టిని మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు, మండల ఇన్‌చార్జి గుగులోత్ రాంచందర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టి మండల అద్యక్షులు జస్వంత్ ప్రసాద్ అద్యక్షతన ఏర్పాటు చేసిన పార్టి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు నియోజకవర్గం అభివృద్ధి అంటు స్వలాభంకోసం కాంగ్రేస్‌పార్టి తరుపున గెలిచి అధికారపార్టిలోకి మారి ఇప్పటికి వరకు అభివృద్ధి ఎక్కడవేసిన గొంగ ళి అక్కడే అన్న చందంగా ఉందని, అభివృద్ధి చేశామంటు గొప్పలు చెప్పుకోవడమే నియోజక ప్రజలు గమని స్తున్నారన్నారు. నియోజకవర్గంలో సీతా రామప్రాజెక్టు, రోళ్ళపాడు ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేసి నియోజకవర్గంలో సస్యశామలం చేస్తామని ప్రారంభకార్యక్రమంలో కెసిఆర్ ఇచ్చిన హామీలు నీటిమూటలేన్నారు. ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు, బయ్యారం, గార్ల మండలాలకు సాగునీరందించకుండా రీడిజైన్ పేరుతో నీటిని మళ్ళించి నియోజక ప్రజలను మోసం చేస్తున్నా అడ్డుకున్న పాపానపోలేదని, అంతేకాకుండా రా ంపురం పాఖాలయేటి చెక్‌డ్యాంపై హెలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని, నిధులు మంజూరు అయ్యాయని గారఢీ మాటలతో తెరాస ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని ఎద్దేవచేశారు. రాష్ట్రంలో బిజెపి ప్రత్యాహ్నాయశక్తిగా ఎదుగనుందని రానున్న ఎన్నికల్లో అధికారం చేపటి ్ట ప్రజలకు సుపరిపాలన అందించనున్నదని, రాష్ట్రప్రజలు బిజెపికి అదికార పట్టంకట్టాలని బిజెపి పాలనకోసం ఎదురుచూస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు అనుగుణంగా టిఆర్ఎస్ నియంతపాలన, ప్రజా, రైతువ్యతిరేక విధానాలను, వైఫల్యాలను గ్రామస్థాయిలో ప్రజలలో ఎండగట్టి ప్రజాచైతన్యం తేవాలని అందుకు పార్టి విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. మండల ప్రజల, ప్రయాణికుల కోరిక మేరకు గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు రైల్వేమంత్రి అనుమతులు ఇవ్వడానికి, కృషి చేసిన రాష్ట్రనాయకులు, మైనార్టిమోర్చా రాష్ట్రకార్యదర్శి విమల్‌కుమార్, లకు కృతజ్ఞతలను తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్ జైన్, నియోజకవర్గ కన్వీనర్ బాలగోపికృష్ణగౌడ్, జిల్లా కార్యదర్శి రుద్రయ్య, జిల్లా, మండల నాయకులు తోడేటి నాగరాజు, రాము, దేవా, జంపాలశ్రీనివాస్, వెంగళిబుచ్చిబాబు, మహేష్, శివకృష్ణ, ఎడ్లశేఖర్, వీరస్వామి, జానిమియా, తదితరులున్నారు.



# ఈ రోడ్డు మీద సోయేది!

## అస్తవ్యస్తంగా ఎంత కాలం

**గూడూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఎంత కాలమైన ఆరోడ్డు అలా ఉండాల్సిందే తప్ప పట్టించుకున్నవారు లేకుండా పోయారు. వాహనదారులకు కూడా ఇలాంటి రోడు ్డతో రోజులు గడపడం అలవాటైపోయింది. ఎవరిని ఏమనుకున్నా వచ్చేదేమీలేదంటూ నిరాశ నిస్ప ృహలకు గురవుతున్న వాహనదారులు తమ ఖర్మ ఇంతేలే అంటూ ఎప్పటికప్పుడు రాజీ పడుతూ ఈ రోడ్డుతోనే నెట్టుకొస్తున్నారు. కొత్తగా రోడ్డు వేసినా, మరమ్మతులు చేపట్టినా మూనా ్నళ్లకే దాని పరిస్థితి యదాతథస్థితికి వస్తున్న క్రమంలో వాహనదారులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. హెవీ లోడ్‌తో వెళుతున్న వాహనాల కారణంగా రోడ్డు ఈ దుస్థితికి చేరుతున్నదన్న విశయం అందరికీ తెలిసినా ఎవరికీ తెలియనట్లు నటిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురిచేయక తప్పదు. పట్టించుకునే వారు ఉండరు...చర య్యలు తీసుకునే వారు కానరారు...మా పరిస్థితి ఏమిటిని ప్రశ్నించే వారికి మౌనమే సమాధానంగా మిగులుతున్నది. రెండు మండల కేంద్రాలను కలుపుతూ సుమారు 18 కిలోమీటర్ల నిడివితో ఉన్న రోడ్డు కేవలం కొన్ని చోట్ల మా త్రమే దెబ్బతింటూ వాహనదారులకు ఇబ్బందికరంగా తయారవుతున్న పరిస్థితిపై అధికార పెద్దలు తమ ధృష్టి సారించకుండా మౌన వ్రతాన్ని కొనసాగిస్తుంటే సమస్యకు పరిష్కారం దొరికేదెక్కడ అన్నది ప్రశ్నార్థకంగానే మిగులుతున్నది. ఏలినవారి పుణ ్యమా అని త్వరలో అన్ని రోడ్లకు మహార్ధశ పట్టబోతున్నదన్న వార్తలు వెలువడుతున్న ప్రస్తుత తరుణంలోనైనా ఈ రోడ్డుకు మోక్షం వస్తుందో వేచి చూడాల్సి న పరిస్థితి మాత్రమే మిగిలి ఉంది. గూడూరు-కేసముద్రం మండల కేంద్రాలను కలుపుతూ ఉన్న ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డు మార్గమధ్యంలోని తీగలవేణి=ఉప్పరపల్లి గ్రామాల మధ్య చాలా చోట్ల అధ్వాన్నంగా తయారై ఉన్న విశయం ఈ మార్గంలో వెళ్లిన వారికి తెలియకుండా ఉండబోదు. అధికార, అనధికార ప్రముఖులు కూడా ప్రయాణిస్తున్న ఈరోడ్డుపై గుంతలమయంగా, ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను పట్టించుకున్న పరిస్థితి కనిపించడంలేదు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా తన నియోకవర ్గ పర్యటనలో భాగంగా కేసముద్రం, గూడూరు మండలాలను సందర్శించినప్పుడు ఈరోడ్డు మీదే ప్రయాణిస్తుంటారు. అయినా శిథిలదశకు చేరిన రోడ్డు మరమ్మతులకు నోచుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఈరోడ్డుపై ప్రధానంగా తీగలవేణి-అర్పనపల్లి గ్రామాల మధ ్య శిథిలమై ఉన్న తీరు వాహనదారులను ఆందోళనకు గురిచేస్తున్నది. ఈ మార్గంలో ప్రతినిత్యం ఆటోలతో పాటు కార్లు, ద్విచక్రవాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతుంటాయి. తీగలవేణి-అర్పనపల్లి మధ్య గుట్టల వద్ద పూర్తిగా ధ్వంసమైన రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఎక్కడికక్కడ గుంతలు పడి, కంకర తేలి భయంకరంగా తయారైంది. యేళ్ల తరబడిగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకున్నవారు లేకుండా పోయారు. తీగలవేణి చుట్టుపక్కల ఉన్న గ్రానైట్ క్వారీల నుండి భారీ లోడ్లతో వెళ్లే కంటైనర్ల కారణంగానే రోడ్డు దెబ్బతింటున్న పరిస్థితి నెలకొని ఉందని ప్రజలు ఆరోపిస్తున ్నప్పటికీ అలాంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టే దిశగా ఆలోచించే వారు కరవయ్యారన్న విమర్శలు కూడా ఉన్నాయి. గుట్టల మధ్య ఇరుకుగా ఉన్న రోడ్డు మంచిగా ఉంటేనే వాహనాల రాకపోకలకు కొంత ఇబ్బందికరంగా ఉంటుందంటే పూర్తిగా శిథిలమైన పరిస్థితిలో వాహనాలు ఎలా వెళతాయని ప్రశ్నిస్తున్నారు. గుట్టల మధ్య సహజంగానే ఇరుకుగా, ఎగుడు దిగుడు, ఎత్తు పల్లాలుగా ఉండి వాహనదారులకు కొంత అసౌకర్యంగానే ఉండే ఈ రోడ్డు గుంతలు పడి ఇప్పుడు మరీ ఇబ్బందికరంగా తయారైంది. వాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన ఈ రహదారిపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టే దిశగా కూడా సంబంధిత శాఖ అధికారులు ధృష్టి సారించకపోవడం ఈ మార్గంలో ప్రయాణించే వారికి శాపంగా పరిణమించింది. యేళ్ల తరబడి నిర్లక్షా ్యనికి గురువుతన్న ఈ రోడ్డు రెండు ముఖ్యమైన మండల కేంద్రాల మధ్య ఉండడం గమనార్హం. మార్కెట్ కేంద్రంగా ఉన్న కేసముద్రం మండల కేం ద్రానికి ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల నుండి కూడా వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు ఇదే ప్రధాన రహదారి కావడం గమనించదగ్గ విశయం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు గూడూరు-కేసముద్రం మార్గమధ్యంలోని తీగలవేణి-అర్పనపల్లి మధ్య అధ్వాన ్నంగా మారిన రోడ్డు దుస్థితిని పట్టించుకొని వెంటనే శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్ల జేబులు నింపే విధంగా కాకుండా ప్రజలకు నిర్ధిష్ట కాలం వరకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని కోరుతున్నారు.





## ఘనంగా మున్నూరుకాపు కార్తీక మాస వన భోజన మహోత్సవం

### ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్‌తూర్పు నియోజకవర్గ మున్నూరు కాపుల ఆధ్వర్యంలో దూపకుంట రోడ్ పరిధిలోని మామిడితోట వనంలో కార్తీక మాస వనభోజన మహోత్స వం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వన భోజన మహోత్స వానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు వారి కుమారులు లోకేష్ పటేల్, మన్‌ప్రీత్ పటేల్ హాజరయ్యారు. ఈ వేడుకలో ప్రముఖ గాయని మధుప్రియ పటేల్, మామిడి మౌనిక పటేల్ , రేలారే రేలా ఫేమ్ సింగర్ గంగాదేవి పటేల్ తమ పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మున్నూరు కాపు సంఘం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గజమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ మున్నూరుకాపులు వ్యవసాయాన్నే ఆధారంగా జీవించే రైతు బిడ్డలని అన్ని రంగాల్లో మున్నూరు కాపులు నేడు రాణిస్తున్నారని, ఈ మధ్య తరగతి జీవితంలో పనుల్లో మనమంతా బిజీ బిజీగా గడుపుతున్నామని ప్రశాంతతను, ఆహ్లాదతను సత్స ంబంధాలను, మనిషికి మనిషికి మధ్య ఆప్యాయత, అనురాగాలను ఈ వన భోజనాలు అందిస్తాయన్నారు. ముఖ్యంగా మున్నూరుకాపు భవన్ ఏర్పాటుకు తాను తప్పకుండా కృషి చేస్తానన్నారు. అన్ని కులాల ప్రజలు ఆర్థిక పరిపుష్టి, అభివృద్ధి చెందాలన్నదే తన ఉద్దేశ్యమని, అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మునూననరుకాపు సంఘం ప్రతినిధులు, కార్పోరేటర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మల్లన్న సన్నిధిలో అన్నదానం

**ఐనవోలు,నవంబర్20,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో సీతారామ పరపతి సంఘం రామన్నపేట,వరంగల్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజన కార్యక్రమం నిర్వహించారు.ఆ సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకొని అనంతరం కార్తీక మాస వనభోజన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు చిట్ల శేఖర్ మాట్లాడుతూ సీతారామ పరపతి సంఘం 1984లో స్థాపించడం జరిగిందన్నారు.అప్పటి నుండి ప్రతి సంవత్స రం సీతారాముల కళ్యాణం వైభవంగా జరుపుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శి కుసుమ సత్యనారాయణ,సహాయ కార్యదర్శి సుధాకర్‌రావు,కోశాధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తుకు గ్రంధాలయాలు

### గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సభలో ఎంపి కవిత




**మహబూబాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

పదిమందికి ఉపయోగపడేలా వందమందికి చెప్పుకునేలా కార్యక్రమం చేసినప్పుడే అది చరిత్రలో నిలిచిపోతుందని మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయ 55వ జాతీయ వారోత్స వాల ముగింపు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నేటి భావితరాల భవిష్యత్తుకు గ్రంధాలయాలు నిలుస్తున్నాయని ఇక్కడ చదువుకుని ఎంతోమంది ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. ఏ కార్యక్రమం అయినా నామమాత్రంగా, తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకుంటే చరిత్రలో కలిసిపోతారని, అలా కాకుండా కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం నిర్వహించే శక్తి అతి కొద్ది మందికి మాత్రమే ఉంటుందని, అలాంటి వారిలో గ్రంధాలయ చైర్మన్ ఒక్కరన్నారు. పట్టుదలతో జీవితాన్ని గెలిచిన ప్రముఖులను ప్రతి రోజు అతిధిలుగా ఆహ్వానించి వారితో మంచి మాటలు చెప్పించి వేలాదిమంది విద్యార్థులకు మంచి మార్గాన్ని చూపిన వ్యక్తి అన్నారు. అనంతరం పాలకమండలి సభ్యులు ఎంపీ కవితను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్, నాయకులు కోడూరి సోమ నర్సి ంహారెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, కవి, రచయిత మద్దెర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివుడికి

## 108 బిందెలతో జలాభిషేకం



**గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బ్రహ్మసూత్రం ఉన్న శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు నగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ శివుడికి భక్తిశ్రద్ధలతో భక్తులతో 108 జలబిందెలతో అభిషేకం నిర్వహించారు. కార్తిక మాసోత్స వాలలో భాగంగా ఆదివారం ఆలయంలో తెల్లవారు జామునుండియే గోత్రనామార్చన, స్వామివారికి, అమ్మవారలకు, దేవాతామూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోత్స రణాలతో భక్తులతో ఆలయ ఆవరణంలోని కోనేటిలో 108బిందెలతో గంగా జలాన్ని తెప్పించి శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి, అమ్మవారలకు, ఆలయంలోని అన్ని దేవతామూర్తులకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోగ, భాధపీడల నుండి రక్షించి కుటుంబాలను ఆరోగ్యంగా, సంతోషంగా ఉండేలా కనుచూపు మేరలో భక్తులను కాపాడాలని భక్తులు ఈసందర్బంగా కోరుకొని తీర్థప్రసాదాలు తీసుకొని దేవుడికృపకు ప్రాప్తులైనారు.

## గోమాతల రక్షణకు చర్యలు తీసుకోవాలి

**ఐనవోలు,నవంబర్19,ప్రభాతవార్త**

గోమాతల రక్షణకు చర్యలు తీసుకోవాలని విశ్వహిందు పరిషత్ వరంగల్,హన్మకొండ జిల్లాల అధ్యక్షుడు కేశిరెడ్డి జైపాల్‌రెడ్డి,కార్యదర్శి శ్రీరామ్ ఉదయ్ కుమార్‌లు ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు.తాము ఐనవోలుకు వస్తున్న క్రమంలో టాటాఏసి ట్రాలీలో అక్రమంగా ఐదు గోమాతలను తరలిస్తున్నారు.కోతకు గోమాతలను తీసుకెళ్తున్నారన్న అనుమానంతో వాహనాన్ని ఆపి సదరు వ్యక్తులను ఆడగడంతో అనుమానస్పదంగా సమాధానం ఇచ్చినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.దీంతో గోమాతలతో పాటు వాహనాన్ని ఐనవోలు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు వివరించారు.అట్టి విషయంపై తగు విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మండలంలో మూగజీవుల అక్రమ రవాణాను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.